

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 22 | జూన్ | 2025 | పేజీలు : 21







## అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



బయ్యారం,జూన్ 21, మేజర్ న్యూస్ (సూర్య):పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం, కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ మిగతా 2లో..

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## ఆనంద యోగం... ఆరోగ్య భాగ్యం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 21, మేజర్ న్యూస్ : భారతీయ సంస్కృతిలో యోగా ఒక భాగం. ఆరోగ్యకర జీవన విధానానికి యోగా ఒక అమోఘ సాధనం. అందరూ మిగతా 2లో..




---

సూర్య వార్తకి స్పందించిన

## పోలీస్ యంత్రాంగం



2 లో

### వానలు కురవాలి.. పంటలు పండాలనీ..

- కొత్తూరు గుట్ట బండలపై నైవేద్యం పెట్టి నాలికతో నాకిన గ్రామస్తులు
- వరదపాశం పేరిట ఏటా నిర్వహణ


2 లో



క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు

## పటిష్టంగా అమలు కావాలి

ప్రభుత్వ పథకాల అమలుతోనే అభివృద్ధి, సంక్షేమం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు పూర్తిస్థాయి వివరాలతో అధికారులు సమావేశానికి హాజరు కావాలి

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం

సమావేశం లో పాల్గొన్న మండల వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులు

6 లో

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

క్వారీ యజమాని ని బెదిరించిన కేసులో అదుపులోకి తీసుకున్న పోలీసులు

బెయిల్ మంజూరు

ఆనందంలో బీఆర్ఎస్ శ్రేణులు

2 లో



# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



## వానలు కురవాలి.. పంటలు పండాలనీ..

- కొత్తూరు గుట్ట బండలపై నైవేద్యం పెట్టి నాలికతో నాకిన గ్రామస్థులు
- వరదపాశం పేరిట ఏటా నిర్వహణ



ములుగు రూరల్, జూన్ 21 ( మేజర్ న్యూస్ సూర్య) : ముఖపించిన వానలు వెనక్కి వెళుతున్న నేపథ్యంలో వానలు కురవాలి, పంటలు బాగా పండాలని ప్రజలు ఇష్టదైవాలకు మొక్కులు చెల్లిస్తున్నారు. ములుగు జిల్లా ములుగు మండలం కొత్తూరు లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్థులు వరదపాశం నిర్వహించారు. శనివారం కొత్తూరు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుట్టపైకి వెళ్లి ప్రత్యేకంగా బియ్యం, చక్కెర, బెల్లం, పాలతో నైవేద్యం తయారు చేయించి బండరాళ్లపై వేసి నాలికతో నాకారు. ఈ ఆచారం ఏళ్లతరబడి నుంచి సాగుతోందని, కొత్తూరు ఆలయం అధ్యక్షుడు కిషన్ రావు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని అనాదికాలం నుండి నిర్వహిస్తున్నామని, ఆనవాయితీగా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు వీరమనేని కిషన్ రావు, కమిటీ సభ్యులు అక్కల సంపత్, దొమ్మటి మల్లయ్య, అడ్డూరి రాజు, గోపి, రాజ్ కుమార్, అప్పని రాంబాబు, కంచ చంద్రమోహన్, అల్లం సమ్మయ్య, వీరమని రవీందర్ రావు, మేడ సమ్మి రెడ్డి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ఆనంద యోగం... ఆరోగ్య భాగ్యం

మొదటి పేజీ తరువాయి..

యోగా చేయాలని పలువురు ప్రముఖులు, కలెక్టర్లు పిలుపు నిచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ప్రాధాన్యాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు , పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

హనుమకొండ, జూన్ 21 మేజర్ న్యూస్: క్వారీ యజమానిని బెదిరించిన కేసులో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని సుబేదారి పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్ట్ చేసి హనుమకొండ కు తరలించారు. శనివారం కోర్టులో హాజరు పరుచగా విచారించిన న్యాయమూర్తి కౌశిక్ రెడ్డి కి సొంత పూచికత్తుతో బెయిల్ మంజూరు చేశారు. హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన కట్టా మనోజ్ రెడ్డి కి హుజురాబాద్ సెగ్మంట్ పరిధిలోని కమలాపూర్ మండలం వంగపల్లి శివారు లో గ్రైనేట్ క్వారీ ఉంది. తన పరిధిలో ఉండటం తో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారని క్వారీ యాజమాని భార్య హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీని పై సుబేదారి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసును కొట్టివేయాలని పేర్కొంటు కౌశిక్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ ను ధర్మాసం కొట్టివేసింది. తాజాగా అదే బెదిరింపు కేసులో కౌశిక్ రెడ్డి ముందస్తు బెయిల్ ఇవ్వాలని వేసిన మరో పిటిషన్ ను సైతం హైకోర్టు నిరాకరించింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు నోటీసులు జారీ చేస్తూ విచారణ ను ఈనెల 24 కు వాయిదా వేసింది. దీంతో కౌశిక్ రెడ్డి ని సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఉదయం నుండి హనుమకొండలోపాడి అరెస్ట్‌పై హైడ్రామా నెలకొంది. బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు తరలి వచ్చారు. శనివారం మధ్యాహ్నం రైల్వే కోర్టుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తరలించగా సుదీర్ఘంగా విచారించిన న్యాయమూర్తి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సొంత పూచికత్తుతో బెయిల్ మంజూరు చేశారు.

మొదటి పేజీ తరువాయి..

కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో 3. కోట్ల20 ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని,దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు, గతం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు



ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం





ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500, 1వెయ్య కలిపి 4500 ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, అనంతరం విడతల వారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం రైతు రుణమాఫీ రైతు బీమా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు, మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు చేయడం జరిగిందని,ఆరు గ్యారెంటీల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.బయ్యారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారులు బరిగెల ఉపేంద్ర భర్త ఉపేందర్ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి వారికి నూతన వస్త్ర లను అందజేశారు, వేగంగా ప్రభుత్వ సూచించిన ప్రకారం ఇంటి నిర్మాణాన్ని చేపట్టి ఆన్లైన్ ద్వారా డబ్బులు జమ చేయడం జరుగుతుందని వారికి సూచించారు.ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేట లో . మూడు కోట్ల, 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు.మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రిగారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె వీరబ్రహ్మచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఒ హరిప్రసాద్, ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ రాజయ్య, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య వార్తకి స్పందించిన పోలీస్ యంత్రాంగం



మహబూబాబాద్ టౌన్, జూన్ 21, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ మండల కేంద్రమైన నెహ్రూ సెంటర్ లో ఇటీవల కాలంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య పద్మవ్యూహాన్ని తలపిస్తోందని వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని పలు ఫిర్యాదులు రావడంతో స్పందించిన పోలీసు యంత్రాంగం శుక్రవారం నెహ్రూ సెంటర్ మెయిన్ రోడ్డు అయిన, స్టేషన్ రోడ్. కూరగాయల మార్కెట్ లో రోడ్డుకు అడ్డంగా పెట్టిన ద్విచక్ర వాహనాలను తోపుడుబండ్లను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా సహకరించాలని స్థానిక దుకాణదారులను కోరారు ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ సమీపంలో ద్విచక్ర వాహనాలు ఎక్కువగా ఉంచడం తో ట్రాఫిక్ సమస్య అధికమవుతోంది అని రోడ్డుకు అడ్డంగా పెట్టిన పలు ద్విచక్ర వాహనాల ఫ్లగ్గులను తొలగించారు, సీఐ ప్రత్యేకంగా మాట్లాడి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని తెలిపారు అదేవిధంగా దుకాణాల ముందర ఎవరైనా ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా వాహనాలు పెట్టినిస్తే అటువంటి వాహనాలపై అపరాధ రుసుము విధించడంతోపాటు దుకాణదారులపై కూడా కేసును నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు సిఐ మహేందర్ రెడ్డి తో పాటు ఎస్సై విజయ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ నాగేశ్వరరావు మరియు



పోలీస్ సిబ్బంది భాస్కర్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్



కిరాణా షాప్ యజమాని

ఇప్పుడు ట్రాఫిక్ సమస్య చాలా మెరుగుపడుతుందని కోరుకుంటున్నాను. ఒక కారు పోవడానికి 20 నిమిషాలు పట్టేది ఇప్పుడు సులభంగా అయినది. పోలీసు వారికి ప్రత్యేకత కృతజ్ఞతలు చెప్పారు.

# యోగాతో అందరికీ ఆరోగ్యం



## నిత్యం యోగా సాధనతో పని ఒత్తిళ్లను అధిగమించవచ్చు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య: ప్రతి నిత్యం యోగా సాధన చేస్తే విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిళ్ళను అధిగమించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువతి యువకులు, విద్యార్థులు ఉత్సహంగా పాల్గోన్న కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన యోగాను ప్రపంచ గుర్తింపు రావడంతో పాటు ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం భారతీయులుగా మనమందరం గర్వపడాలని, యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటామని తెలిపారు. యోగా అభ్యాసన వలన మన జీవితకాలాన్ని పోడిగించుకోవచ్చని అన్నారు. అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా శిక్షకులతో పోలీస్ కమిషనర్తో సహా పోలీస్ అధికారులు, సిబ్బంది విద్యార్థులు ఉత్సహంగా సాధన చేసారు. కార్యక్రమములో డిసిపిలు షేక్ సలీమా,అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్కుమార్, బోనాల కిషన్, ప్రభాకర్ రావుతో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఎస్.ఐలు , పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.





## అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జూన్.21, మేజర్ న్యూస్ (సూర్య):యోగ సాధన ప్రతి ఒక్కరి జీవితం లో భాగం కావాలని, యోగా తోనే ఆరోగ్యంగా ఉంటారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఆయుష్ శాఖ, జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తిని, జిల్లా అధికారులతో కలిసి యోగ కార్యాక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి యోగ కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యంగా, ప్రశాంతంగా జీవించేందుకు యోగా గొప్ప మార్గమని, రోజూ కొన్ని నిమిషాలు యోగాకు కేటాయించడం ద్వారా ఎన్నో రకాల ఆరోగ్య



సమస్యల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు సంకల్పం తీసుకొవాలని ప్రతి ఒక్కరూ వారి జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని అన్నారు. యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని... యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి..ఏకాగ్రత, రోగనిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్ బత్తిని మాట్లాడుతూ సమస్యలతో జీవనం



సాగిస్తున్న తరుణంలో వాటిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు ప్రతిరోజు యోగా సాధన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనేక శారీరక,ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితం లో ఒక భాగం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం వేళలా కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు దరి చేరకుండానే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు, తదితరులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డి.ఎస్.ఓ ప్రేం కుమార్, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, నాచురోపతి డాక్టర్ యశస్విని,డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ శ్రావణ్ కుమార్,యోగా ఇన్స్పెక్టర్ డాక్టర్ హేమ సుందర్,ప్రియాంక, లావణ్య, కమల్, అనిల్, డిప్యూటీ మాస్ మీడియా కో.ఆర్డినేటర్ కొప్పు ప్రసాద్, జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కునువజ్రాయుధంగా వాడి గ్రామ అభివృద్ధిని సాధిద్దాం

### మాజీ ఉపసర్పంచ్ ఆకుల వెంకన్న

### స్థానిక ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకువస్తున్న

### శివయ్య సన్నిధిలో కరపత్రాల ఆవిష్కరణ

నెల్లికుదురుజూన్ 21 మేజర్ న్యూస్(సూర్య) : గతంలోఉప సర్పంచ్ గ గ్రామ అభివృద్ధికి సేవలందించిన నేనురాబోయే స్థానిక ఎన్నికలలో స్వతంత్ర



అభ్యర్థిగాసర్పంచ్ బరిలో నిలుస్తున్నా నని మాజీ ఉపసర్పంచ్ ఆకుల వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోనిశివాలయంలో ఆకుల వెంకన్నజ్యోతి దంపతులుస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకులు వెలకూచి వెంకన్న శర్మ వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కరపత్రాలు ఆవిష్కరించి, ఇంటింటికి తిరుగుతూ పంచిపెట్టారు.అనంతరం వెంకన్న



మాట్లాడుతూస్వచ్ఛందంగా నిస్వార్ధంగాగ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఏకైక లక్ష్యంతోఅవినీతి రహిత పాలన అందిస్తానని,గ్రామ పంచాయతీకి వచ్చే నిధులతో గ్రామ అభివృద్ధిరాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిది ద్దుతానని అన్నారు. ప్రజలపై ఉన్న విశ్వాసంతోరాబోయే ఎన్నికలలోరిజర్వేషన్ అనుకూలి స్తేపార్టీల తో సంబంధం లేకుండా స్వతంత్ర అభ్యర్థిగాపోటీ చేయడానికి సిద్ధంగా



ఉన్నానని అన్నారు. గ్రామ పంచాయతీకి ప్రతి నెల రకరకాల నిధులుజనాభా ప్రతిపాదికన జమవుతున్నా యని, సంవత్సరానికి సుమారు 80 లక్షల రూపాయల నిధులుస్వలాభంతోస్వార్థంగా అభివృద్ధిని అట్కెక్కిస్తున్నారని అన్నారు.మీరు అవకాశం కల్పిస్తేప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రూపాయికి గ్రామసభలో ప్రజలకు లెక్కచూపి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. మండలంలో మేజర్ గ్రామ పంచాయతీల నెల్లికుర గ్రామంలో ఎంతోమంది మేధావులు విద్యావంతులుచైతన్యవంతులైన యువతి యువ కులు ఉన్నప్పటికీఎటువంటి అభివృద్ధి కల్పించ డం లేదని,మీ అందరి సహకారం నాకు అందిస్తేమీ సలహాలు సూచనలతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో కోల యాకన్న,పాపన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాల నమోదు పెరగాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వివిధ సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం, రవాణా సదుపాయం, గురుకుల కళాశాలల్లో ఏర్పాటు చేయాల్సిన వసతుల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలల్లో ఎంతమంది విద్యార్థులు చేరారు, ఇంకా ఎంత మంది చేరనున్నారు, ఏయే కళాశాలల్లో ఎంత మంది విద్యార్థుల సంఖ్య ఉంది, ఎంత మంది బోధనా సిబ్బంది ఉన్నారు, గురుకులాల్లో గత విద్యా సంవత్సరంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, జూనియర్ కళాశాలలకు సమీపంలో ఎన్ని గురుకుల హాస్టల్స్ ఉన్నాయి, కళాశాలలకు బస్ సౌకర్యాలు ఉన్నాయా అని అధికారులు, ప్రిన్సిపాల్స్ ను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి కళాశాలలకు సమీపంలో ఉన్న హాస్టల్స్ లో ఇంకా సీట్లు పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఏయే కళాశాలల్లో చేరారనే వివరాలను తనకు వారం రోజుల్లో నివేదికను అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోపాల్ మాట్లాడుతూ జిల్లాలో 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. జూనియర్ కళాశాలల్లో ఇప్పటి వరకూ 1867 ప్రవేశాల సంఖ్య నమోదైయిందన్నారు. ఇంకా నమోదు శాతం పెరుగుతుందన్నారు. సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ప్రేమ కళ, బీసీ వెల్ఫేర్ డిడి లక్ష్మణ్, ఆర్టీసీ ఆర్ ఎం ధరమ్ సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

### రామప్పను సందర్శించిన 16 దేశాల

# విదేశీ అధికారుల బృందం



వెంకటాపూర్(రామప్ప) జూన్ 21 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని పాలపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శనివారం హైదరాబాదులోని మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కొరకు వచ్చిన 16 దేశాలకు చెందిన 49 మంది విదేశీ అధికారులు



సందర్శించారు. నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్, కెన్యా, ఉగాండా, సుడాన్, తజికిస్తాన్, సీచెల్లిస్, మజాంబిక్యూ, చిలీ, ఇథియోపియా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, టూనిషియా, సెర్రి లియాన్, తథితర దేశాలకు చెందినవారు. వీరంతా శిక్షణలో భాగంగా రామప్ప దేవాలయం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించగా ఆలయ శిల్ప కళా అద్భుతంగా ఉందని కోనియాడారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఎంసి హెచ్ ఆర్ డి ఐ టి అధికారులు నంద కిషోర్, రవి, సతీష్, ఎస్ఎస్ చల్ల రాజు, ఏఎస్ఎస్ సాంబా రావు, తదితరులు ఉన్నారు.



### యోగాతో ఆయుషు పెరగడమే కాకుండా

# సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు

### యువత వ్యసనాలకు బానిస కావద్దు: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 21 (మేజర్ న్యూస్): ప్రతి ఒక్కరూ యోగ చేయడం వలన వారి ఆయుషు పెరగడమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించు కొని డిబ్ల్యూసిడి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో నిర్వహించిన యోగ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి గోపాల్ రావు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసిన కలెక్టర్ యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక, శారీరక, ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని సూచించారు. యువతీ యువకులు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ఆరోగ్యం కోసం యోగా చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం వేళలా కొంత సమయాన్ని కేటాయిస్తూ యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, యోగ చేయడం వలన పలు రకాల వ్యాధులు దరి చేరకుండానే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. అనంతరం యోగ ఆసనాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్), యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీ గురు శివ కృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్ లు పాల్గొన్నారు.





# నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలి

### ఆరోగ్యకర జీవనానికి యోగ ఎంతో మేలు చేస్తుంది

### కలెక్టర్ రాహుల్ శర్మ

### జిల్లా కేంద్రంలో ఘనంగా యోగా దినోత్సవం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 21 మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, ఆయుష్ష శాఖలు సంయుక్తంగా నిర్వహించిన యోగా వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా ఆయన యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం 'యోగా ఫర్ వన్ ఎర్త్ ,వన్ హెల్త్ థీమ్ చేపట్టి నట్లు తెలిపారు. శరీరాన్ని యోగా ద్వారా శుద్ధి చేసి, మంచిని





ఆచరిస్తూ, మంచి ఆలోచనలతో అమూల్యమైన ఫలితాలను సాధించేందుకు దివ్యమైన ఆయుధంగా యోగా ఉపయోగపడుతుందని అన్నారు. యోగా సాధన ద్వారా మనస్సు అలజడి లేకుండా నిర్మలంగా ప్రశాంతంగా ఉంటుందని, తద్వారా వచ్చే ఆలోచనలతో మరింత ప్రభావవంతంగా ప్రజలకు సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. యోగా అనేది వ్యాయామం కాదని ,ఇది శరీరానికి ఆరోగ్యానికి, మనసుకు



ప్రశాంతతను ఇచ్చే గొప్ప మార్గమని అన్నారు. నిత్యం యోగా సాధన మానసిక వత్తిడిని జయించడానికి అవకాశం ఉంటుందని యోగా చేయడం దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరకంగా బలంగా, మానసికంగా నిలకడగా శక్తి వంతంగా ఉంటామని అన్నారు. ప్రతి రోజు కనీసం 30 నిమిషాలు యోగా చేసేందుకు సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. మనం ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు మన కుటుంబం సంతోషంగా ఉంటుందని, విధుల నిర్వహణలో అంకితభావంతో పనిచేయగలమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఆయుష్ష వైద్యులు డా తనూజా రాణి, డిపిఓ వీర భద్రయ్య, డిఎస్పీ సంపత్ రావు, ఈడిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర జీవితానికి ప్రధాన సూత్రం యోగా

### శరీరం, మనస్సు కి శక్తినిచ్చేదే యోగా
### మనస్సును నిశ్శబ్దం చేసే అభ్యాసమే యోగ
### ప్రతీ ఆసనం ఆరోగ్యాన్ని ఇస్తుంది
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య: ఆరోగ్యకర జీవితానికి ప్రధాన సూత్రం యోగా అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శనివారంఅంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ధర్మకంచ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ చేతన్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ఆరోగ్యమే







మహాభాగ్యం అని ఇందుకోసం యోగ ఎంతగానో దోహద పడుతుందన్నారు జిల్లా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా ను ప్రతీ ఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమాన్ని ఈరోజు జిల్లా స్థాయిలోనే కాక మండల స్థాయిలో వివిధ ప్రదేశాల్లో పాఠశాలలో, కార్యాలయల్లో కూడా నిర్వహించామన్నారు నిత్యజీవితంలో ప్రతీ ఒక్కరు విధిగా యోగా ను అలవాటు చేసుకోవాలని దానివల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు రావన్నారు . యోగ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయ పడుతుందని, యోగ ఆసనాలు చేయడం వల్ల ఒత్తిడి తగ్గి ఏకాగ్రత, రోగనిరోధక శక్తి కూడా పెంచుతుందన్నారు అనేక శారీరక,ఆరోగ్య ప్రయోజనాలను అందించే యోగ అందరి జీవితం లో ఒక భాగం కావాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని వయస్సు తో సంబంధం లేకుండ ప్రతీ ఒక్కరు యోగ కోసం రోజులో కొంత సమయం కేటాయించాలిసిన అవసరం తప్పకుండ ఉందన్నారు. కార్యక్రమం లో వివిధ శాఖలకు చెందిన అధికారులు, విద్యార్థులు, యువత, ప్రజలు పాల్గొన్నారు



### ప్రో.జయశంకర్ విగ్రహానికి నివాళులు అర్పించిన శాసన మండలి డిప్యూటీ చైర్మెన్, బల్దియా కమిషనర్
### ఏకశిల పార్క్ ఆక్రమణకు గురికాకుండా చూడాలని ఆదేశించిన శాసన మండలి డిప్యూటీ చైర్మెన్



హనుమకొండ, జూన్21, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రో. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 14 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం హనుమకొండ లోని ఏకశిలా పార్కు లో గల ఆ మహనీయుని నిలువెత్తు విగ్రహానికి తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండా ప్రకాష్ తో కలిసి బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్, కమిషనర్ పార్క్ ఆవరణలో కలియ తిరిగిన నేపథ్యం లో స్థానిక వాకర్ అసోసియేషన్ సభ్యులు పార్కులో నెలకొని ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువస్తూ పార్కులో ఉత్తరం వైపు ఉన్న ఖాళీ స్థలంలో గ్రంథాలయ ఏర్పాటుకు గతం లో హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అట్టి స్థలంలో గ్రంథాలయం ఏర్పాటు చేయని క్రమంలో ఆక్రమణకు గురి అయ్యే అవకాశం ఉన్నందున తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పార్కులో పొడవైన చెట్ల తో గ్రీనరీ బాగుందని ఆహ్లాదాన్ని పంచేలా పూల మొక్కలను కూడా నాటాలని ఈ సందర్భం గా మండలి డిప్యూటీ చైర్మన్ కమిషనర్ కు సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా మరణాలను అరికట్టాలి

### గ్రామాలలో క్లోరినేషన్ చేసిన నీటిని అందించాలి
### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య: డయేరియా మరణాలను అరికట్టాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం స్టాప్ డయేరియా క్యాంపియన్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉంటుందని గ్రామాలలో క్లోరినేషన్ చేసి నీటిని అందించాలన్నారు. డయేరియా నివారణకు గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని



సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ-శిశు సంక్షేమశాఖ, పంచాయతీరాజ్, విద్యాశాఖ, రూరల్ డెవలప్మెంట్, మిషన్ భగీరథ శాఖలు సమన్వయంగా పని చేయాలన్నారు. గ్రామాలలో 0-5 సంవత్సరాల పిల్లలు ఉన్న ఇళ్ల లో ఓఆర్ఎస్, జింక్ ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు. ఈనెల 16 నుండి 31 వరకు జిల్లాలో అన్ని ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు . ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేటు పాఠశాలల్లో కూడా డయేరియా పై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వైద్య ఆరోగ్య సేవలు వినియోగించుకొని డయేరియా వ్యాధి గురికాకుండా ఉండాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో 78840 ఐదు సంవత్సరాల లోపు మంది పిల్లలు ఉన్నారని, ప్రతి శిశువుకు ఈ క్రింది లక్షణాలు తీవ్రనీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, వాంటింగ్స్, అస్వస్థత, మగతగా ఉండడం, జ్వరము ఉన్నట్లయితే వారికి ఓఆర్ఎస్ ద్రావణంతో పాటు జింక్ టాబ్లెట్లు లేదా సిరప్ ఇస్తామని తెలిపారు. . జిల్లాలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు రెండు లక్షలు, జింక్ టాబ్లెట్లు 25000, జింక్ సిరప్ బాటిల్స్ 2350 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఓఆర్ఎస్ తయారు చేయు విధానము మరియు జింకు తీసుకునే విధానమును గృహ సందర్శనకు వెళ్ళినప్పుడు తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రజలకు నిరంతరము ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించినారు. సాధారణంగా వర్షాకాలంలో కలుషితమైన నీరు, కలుషితమైన ఆహారము ,వ్యక్తిగత పరిశుభ్రత



లేకపోవడం వలన ఈగల వలన ఈ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని తెలిపినారు, పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సహాయంతో తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. వివిధ శాఖలు వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయపరచుకొని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సేవలందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎండిహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య, డాక్టర్ అర్చన, డాక్టర్ విజయకుమార్, మున్సిపాలిటీ ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, వర్ధన్నపేట మున్సిపాలిటీ కమిషనర్ సుధీర్ , సి డబ్ల్యూ ఓ రాజమణి, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి సుజన్ తేజ, డి ఆర్ డి సూపరింటెండెంట్ భవాని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు

# పటిష్టంగా అమలు కావాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ వ్యవసాయానికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించగా వీటిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కృషి సమ్మాన్ నిధి, కృషి సించయ్ యోజన పథకాలు రైతులకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని వివిధ మండలాల్లో పామాయిల్ సాగుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాలో ఎక్కువ మంది రైతులు ఎక్కువమంది రైతులు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ ఎక్కువగా ఉన్న పామాయిల్ సాగులో రైతులను ప్రోత్సహించే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వైద్య ఆరోగ్యశాఖ అంశాలు సంబంధించి వివరాలను వెల్లడించగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ సంఖ్యలో డెలివరీలు పెరిగే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పీఎంఆర్ఎఫ్ ఎంతమంది తీసుకుంటున్నారనే వివరాలను, క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన వారి వివరాలను, వారికందిస్తున్న వైద్య సేవలు, కోలుకున్న వారి వివరాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు అందజేయాలన్నారు. వచ్చే దిశ మీటింగ్ నాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలు, శాఖలకు సంబంధించిన అన్ని వివరాలు ఉండేలా అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యేకడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రసూతి సేవలను అందించాలన్నారు. పల్లె, బస్తీ దావఖానాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు. శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డుల వినియోగించుకుంటున్న వారి సంఖ్యను ఎంత అన్నది గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ శాతం డెలివరీలు అయ్యే విధంగా గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధించిన వివరాలను వివరించగా దీనిపై ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో మరిన్ని అదనపు కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఆరోగ్యం అంటే శారీరక, మానసిక పరిస్థితులు బాగుండే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేలా, ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా వైద్య



ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ఐసిడిఎస్ ద్వారా బరువు తక్కువగా ఉన్న పిల్లలకు సరైన పోషకాహారాన్ని అందించి సాధారణ స్థితికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతల సంఖ్యలో వ్యత్యాసం ఉందని, వాటిని సరిచూసుకోవాలని సూచించారు. సఖి కేంద్రం పరిధిలో ఇప్పటివరకు మహిళలు శిశువులకు అందించిన సేవల గురించిన వివరాలతోపాటు బాధిత మహిళలు, శిశువులకు సంబంధించిన కేసుల వివరాలను అందజేయాలని పేర్కొన్నారు. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు తక్కువ కావడానికి కారణాలు ఏంటని అడిగారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ, ప్లే స్కూల్స్ ఎక్కువగా ఉండే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నప్పటికీ విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల



నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాఖాన్ని మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వివిధ కార్యక్రమాలను గురించి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివరించగా దీనిపై కడియం శ్రీహరి స్పందిస్తూ రాంపూర్ మడికొండ ప్రాంతాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని తెలిపారు. హుజూరాబాద్ ప్రాంతం వైపు డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదన ఉందని, దీనిపై పరిశీలన చేయాలని కమిషనర్ కు సూచించారు. అమృత్ పథకం గురించి మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద నిధులు ఉన్నాయని, అదేవిధంగా స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయాలన్నారు. ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ అమృత్ 2.0 నిధులు తక్కువగా ఉన్నాయని అన్నారు. మైనింగ్ శాఖకు సంబంధించి ఏడి రవిశంకర్ వివరాలను వెల్లడించగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మండలి వైస్ ఛైర్మెన్ బండా ప్రకాష్ మాట్లాడారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష అనంతరం దిశ కమిటీ ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు వచ్చే అవకాశం ఉన్నందువలన వచ్చే దిశ కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు రైల్వే, పర్యాటక, దేవాదాయ, ఆర్కియాలజీ శాఖలు, యూనివర్సిటీ అధికారులు పాల్గొనాలన్నారు. జూలై 21న పార్లమెంట్ సమావేశాలు ఉన్నందువలన వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ పథకాల ద్వారా ఇప్పటివరకు వచ్చిన నిధులు, ఇంకా రావాల్సిన వాటిపై అధికారులను పూర్తి సమాచారం అడిగి తెలుసుకుంటున్నట్లు చెప్పారు. సమావేశం ముందునాటి రోజు వరకు సంబంధిత శాఖల అధికారులు అన్ని వివరాలతో హాజరుకావాలని సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దిశ కమిటీ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, అమలు జరుగుతున్న తీరు, వాటి పురోగతి అన్ని వివరాలతో సమావేశానికి హాజరై వెల్లడించాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



గోవిందరావుపేట, జూన్ 21 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని పసర గ్రామంలో శనివారం కాకతీయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు దిడ్డి మోహన్ రావు, డాక్టర్ కుమారస్వామి, అనిశెట్టి రామకృష్ణ, ఇదినూరి పాపిరెడ్డి, కర్ర సాంబశివరెడ్డి, ఈరు నాయక్, బాబురావు, సూడి శ్రీనివాస్ రెడ్డి, దీప్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పొందిన రైతుల జాబితాను ప్రదర్శించిన వ్యవసాయ అధికారులు

వెంకటాపూర్(రామప్ప) జూన్ 21 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని నల్ల గుంట, నారాయణగిరి పల్లి, సింగరకుంటపల్లి తిమ్మాపూర్, పాపయ్యపల్లి, కేశవపూర్, అడవి రంగాపూర్, నర్సాపూర్, వెంకటాపూర్ గ్రామపంచాయతీల వద్ద రుణమాఫీ పొందిన రైతుల జాబితాను ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు వ్యవసాయ అధికారులు శనివారం నాడు వివిధ గ్రామపంచాయతీలలో ప్రదర్శించడం జరిగింది. రుణమాఫీ అర్హుల జాబితాని ప్రదర్శించడం ద్వారా గ్రామంలో రైతులకి ఎంత మంది రైతులకు రుణమాఫీ అయిందనేది ప్రజలందరికీ తెలియడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు శైలజ, పవన్,డయానా, శ్రీనివాస్, సునీల్, పంచాయతీ కార్యదర్శిలు, గీతాంజలి, రాజు, రాజేందర్,రైతులు పాల్గొనడం జరిగింది.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భర్త పురం నరేష్

తాడ్వాయి జూన్ 21మేజర్ న్యూస్ సూర్య : యోగాతోని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భర్త పురం నరేష్ అన్నారు. యోగ డే సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతు యోగా మనిషి శరీరానికి ఆరోగ్యాన్ని,మనస్సుకు శాంతిని, ఆధ్యాత్మికంగా ఎదుగుదలకూ మార్గదర్శకం,భారతీయ సంస్కృతిలో యోగాకి ఉన్న ప్రాధాన్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకరావడానికి కృషి చేసినారు.యోగా ప్రతియొక్కరి జీవితంలో భాగమైతే మన వ్యక్తిగత – మానసిక జీవితం అద్భుతంగా ఉంటుంది.యోగాతో ప్రపంచమే ఆరోగ్యంగా అవుతుంది. యోగా అలవరుచుకుంటే,ఎవరికి వారే వైద్యులు అయిపోతారు.జీవితాలను మార్చుకుంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ డ్యాగల సాలందర్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జంగా హన్మాంతరెడ్డి, బూత్ అధ్యక్షులు రఘు,ఆవాసం ఇంచార్జి మైపతి సంతోష్ ,నాయకులు సేనాపతి, జీడీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: డీఎస్పీ సూర్యనారాయణ

### ఆదర్శ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

కాటారం, జూన్ 21, మేజర్ సూర్య న్యూస్: ప్రతిరోజు యోగా చేస్తూ ఆహారపు అలవాట్లు మార్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చునని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యోగ సాధకులతో కలిసి యోగా ఆసనాలు, మెడిటేషన్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు







ప్రశాంతతను అందిస్తుందన్నారు. ప్రతిరోజూ యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక , మానసిక ధైర్యాన్ని పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాల న్నారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో ముందుకెళ్లాలని అన్నారు. క్రమశిక్షణతో ఉంటూ ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగా ఆసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, , యోగ సాధకులు కుమార్, వనిత, రవీందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### వర్ధన్నపేట ఏసీపి నర్సయ్య

వర్ధన్నపేట జూన్ 21 మేజర్ న్యూస్ సూర్య:యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య అన్నారు.జూన్ 26 అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవన్ని పురస్కరించుకొని జరుపుతున్న అవగాహన సదస్సులో భాగంగా శనివారం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మా ట్లాడుతూ విద్యార్థులు , యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ విని యోగం సమాజంలో అతి పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెడు స్నేహాల వలన మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్న యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను నిశితంగా పరిశీలిస్తుండాలని కోరారు. మాదక ద్రవ్యాల అమ్మ కాలు, వినియోగం వంటివి గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ వినియోగంపై యువతను చైతన్యవంతం చేయాలని సూచించారు. అలాగే యువతలో మార్పు తీసుకురావడం ద్వారానే డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం సీఐ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గంజాయి హెరైన్, నార్కోటిక్స్ యొక్క దుష్పరిణామాలను తెలియచేసారు ఈ కార్యక్రమంలో ఎస్సై చందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్, ఎన్సిసి ఆఫీసర్ ఎన్ మనుజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, కుమార స్వామి, దేవయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.






# యోగాతో ఉల్లాసం... ఉత్సాహం

వరంగల్ జూన్ 21 మేజర్ న్యూస్ (సూర్య)నిత్యం యోగా చేయడం ద్వారా ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎచ్ఎం టి.శారదాబాయి అన్నారు.శనివారం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఆవరణలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పలు యోగా ఆసనాలు వేశారు.అనంతరం ఎచ్.ఎం శారదాబాయి మాట్లాడుతూ యోగాసనాలు అభ్యసించడం ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ దినోత్సవం




వర్ధన్నపేట జూన్ 21 మేజర్ న్యూస్ సూర్య: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 21 జూన్ శనివారం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో పాటు ఎన్సిసి క్యాడెట్లు కలిపి సుమారు రెండు వందల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల ఎన్సిసి ఆఫీసర్ ఎన్ మనుజేందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు జి కుమార స్వామి ఆధ్వర్యంలో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రంగా అనిల్, బ్యూలా బెట్రీస్



లు మాట్లాడుతూ మనసుకు,శరీరానికి స్వస్థత చేకూర్చేదే యోగ అని, ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, కుమారస్వామి, దేవయ్య, లలిత్ కుమార్, కళ్యాణి, సునీత, రోహిణి, మంజు సుప్రియ, జిని, ప్రియదర్శిని, డి రాజకుమారి, ఎండి రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, జి సురేష్, సుధా, గాయల సుమన్, తదితరులు పాల్గొన్నారు.



# యోగా భారతీయ వారసత్వ సంపద

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**వేయి స్తంభాల దేవాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు**

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య: యోగా భారతీయ వారసత్వ సంపద అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్



కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో ఆయుష్, పురావస్తు, వైద్య ఆరోగ్యశాఖల ఆధ్వర్యం లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, యోగా గురువులు, యోగా సాధకులు, ఎన్సిసి కేడేట్లు, తదితరులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో యోగాకు సంబంధించిన పలు ఆసనాలను వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ యోగాను ఐక్యరాజ్యసమితి 177 దేశాల అనుమతితో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. యోగాను అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. యోగా ద్వారా శరీరము, మనసు, ఆత్మ ఏకమై మనలో పాజిటివిటీని పెంపొందిస్తుందని, నెగిటివిటీని దూరం చేస్తుందన్నారు. యోగా ద్వారా మంచి ఆలోచనా దృక్పథం ఏర్పడుతుందన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ కేంద్రాల సమాచారం అందించినట్లయితే యోగా నేర్చుకోవాలి అనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. యోగా సాధన చేయడం ద్వారా శరీరం వింటుందన్నారు. యోగా చేయకపోతే శరీరం చెప్పినట్టు వినాల్సి వస్తుందన్నారు. మనల్ని మనం కాపాడుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మన పూర్వీకులు మన శరీరంలోని ప్రతి అవయవాన్ని కదిలించి, ప్రసరణను మెరుగుపరిచే అద్భుతమైన యోగాను మనకు అందించారని పేర్కొన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ



కనబరచాలని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ యోగా, వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. యోగా శిక్షణకు మరిన్ని కేంద్రాల్లో అందుబాటులోకి రావాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్సిసి గ్రూప్ కమాండర్ కల్నల్, వీర్ చక్ర అవార్డు గ్రహీత సచిన్ నింబాల్కర్, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, సంబంధిత శాఖల అధికారులు, యోగా గురువులు, సాధకులు పాల్గొన్నారు.







### జిల్లాలో రైతు ఖాతాల్లో రూ.153.47 కోట్ల రైతు భరోసా నిధులు జమ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్, జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య: రైతులకు పెట్టుబడి సాయం అందించి తద్వారా వారి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగు పరచడానికి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12 వేల పంట పెట్టుబడి సాయం (రెండు విడతల్లో) వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తున్నట్లు తెలిపారు. దీన్ని రెండు విడతల్లో (వానా కాలం 6000,యాసంగి సీజన్లకు రూ. 6,000 చొప్పున) అందజేస్తారని పేర్కొన్నారు. ఈ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు వరంగల్ జిల్లాలో 1,52,975 మంది రైతులకు రూ..153.47 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగా

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ , జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య: మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగ అని,చారిత్రాత్మక ప్రదేశంలో యోగా చేయడం మన సాంస్కృతి గొప్పతనాన్నిగుర్తు చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్, పురావస్తు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ కోటలోని కీర్తి తోరణాల మధ్య దాదాపు 1000 మందితో నిర్వహించిన యోగ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూఈ సంవత్సరం 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగ ఫర్ వన్ ఎర్త్ - వన్ హెల్త్ అనే అంశంపై ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటున్నారని తెలిపారు. యోగ విశిష్టత దాని ప్రాముఖ్యత దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి కలెక్టర్ వివరించారు. ఆధ్యాత్మిక అనుభూతికి ప్రతి ఒక్కరు యోగాను జీవనశైలిలో అలవర్చుకోవాలన్నారు.





మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి యోగ నిదర్శనమని, ఆరోగ్యానికి జీవ ఔషధమని కలెక్టర్ తెలిపారు. తనువు మనస్సు ఆత్మను ఏకం చేసి సాధనమే యోగా అన్నారు. యోగా అనేది ఒక సంపూర్ణ జీవన విధానం అని మన ఆరోగ్యానికి శ్రేయస్సుకు చాలా అవసరమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు యోగాకు ఉదయం కొంత సమయాన్ని కేటాయించి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో కలిసి యోగ ఆసనాలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, పోశాల పద్మ స్వామి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ అనసూయ, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి,ఆయుష్ జిల్లా ఇంచార్జ్ మైదం రాజు, డిపిఆర్ఓ అయూబ్ అలీ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, సిపిఓ గోవిందరాజన్, డి బి సి డి వో పుష్పలత, తాసిల్దార్ లు నాగేశ్వరరావు, ఫణి కుమార్ , యోగా గురువు అమృతవల్లి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, పురావస్తు శాఖ అధికారి కృష్ణారెడ్డి, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డయేరియా నివారణకు కృషి చేయాలి

## వైద్యాధికారి డాక్టర్ సరోజ

చెన్నారావుపేట, జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య: వర్షాకాలం ఆరంభంలో వచ్చే డయేరియా నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. స్టాప్ డయేరియా అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 16 నుండి జులై 31 వరకు వర్షాకాలం ఆరంభంలో చిన్న పిల్లలు పెద్దలు డయేరియా బారిన పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాచి వాడపోసిన త్రాగు నీరు త్రాగాలని, వేడి ఆహార తీసుకోవాలని, వాంతులు వీరేచనాలు అయితే వెంటనే ప్రభుత్వ దావఖానలో సంప్రదించాలని అన్నారు. వ్యాధి బారిన పడిన వారికి తరచుగా ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలని, జింక్ ఇవ్వడం వలన వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకధికారి బాలకృష్ణ, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు

## స్కూల్ బ్యాగులు బుక్స్ పంపిణీ



గీసుగొండ జూన్ 21 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలోని వివిధ గ్రామైక్య సంఘాల పరిధిలోని కిశోర బాలబాలికలకు స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రడం భరత్ కుమార్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు స్కూలు బ్యాగులు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.స్థానిక ఐకెపి క్లస్టర్ కోఆర్డినేటర్ పొగాకు సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రడం భరత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రముఖ సామాజిక సేవకులు ఉపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి, ఊకల్ ,శాయంపేట మాజీ ఎంపీటీసీలు వీరారావు, బిక్షపతి, రాంపూర్, ఊకల్ గ్రామాల మాజీ సర్పంచులు గాజర్ల గోపి, బోనాల అశోక్ మరియు రేవంత్ రాథోడ్ తదితరులు అతిథులుగా హాజరైనారు.గ్రామ మహిళా సంఘాల వీరగొని జ్యోతి,కర్ణకంటి సరస్వతి, వీరగొని హేమలత, వరిగల రజిత, మానుకోండ కిరణ్,సాంబరాజు, ప్రకాష్,శివకుమార్,గీత లక్ష్మీనారాయణ, మహిళా పరపతి సంఘం కోశాధికారి కత్తి హేమలత,గీసుకొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద అనిల్,పేర్ల శ్రవణ్,శివ,కార్తీక్,రణధీర్,రఘు, మహిళలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యానిలయలో ఘనంగా యోగా దినోత్సవం



గీసుగొండ జూన్ 21(సూర్య) 15వ డివిజన్ రెడ్డిపాలెంలోని విద్యానిలయ హై స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కవిత మాట్లాడుతూ యోగాతో వ్యక్తిగత, సామాజిక ఆరోగ్యం,ఐక్యత,ప్రశాంత లభిస్తుందన్నారు. విద్యానిలయ హై స్కూల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పలు యోగా ఆసనాలు వేసినట్లు తెలిపారు.విద్యార్థులకు యోగా పై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిత, డైరెక్టర్ కోటిరెడ్డి పాల్గొన్నారు.

# యోగ అన్నింటిలోకి సంజీవని



## ప్రధాన న్యాయమూర్తి పట్టాభిరామారావు

వరంగల్ లీగల్: 21 జూన్: మేజర్ న్యూస్ (సూర్య)యోగ అన్నింటిలోకి సంజీవనిలా మారిందని హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ కె పట్టాభి రామారావు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణలో హనుమకొండ జిల్లా న్యాయ సేవా సంస్థ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం యోగ మహోత్సవాన్ని న్యాయమూర్తులు, న్యాయవాదుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ కే పట్టాభి రామారావు మాట్లాడుతూ చిన్న రోగాలకు సైతం పాశ్చాత్య వైద్యం వైపు వెళ్తున్న ఈ రోజుల్లో నిత్య యోగ సాధన వల్ల శారీరక ,మానసిక ఆరోగ్యం ,శక్తి ,తేజస్సు అందిస్తుందని అన్నారు. ఈ క్రమంలో పతంజలి యోగ గురువు జితేందర్, యువ భారత్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది విజయేందర్ పటేల్ యోగ, శ్వాస మీద ధ్యాస యోగాసనాలు ప్రదర్శించి న్యాయమూర్తులకు న్యాయవాదులకు యోగ వల్ల ఉపయోగాలు వివరించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, హనుమకొండ బార్ అసోసియేషన్ యోగ గురువులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి క్షమ దేశ్ పాండే ,ప్రధాన సహాయ సీనియర్ సివిల్



న్యాయమూర్తి రామలింగం, మూడవ, నాలుగవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తులు సిరిసిల్ల ప్రియాంక, ఫరీహ అహ్మద్, హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు పులి సత్యనారాయణ, కొత్త రవి, పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం లో ప్రపంచం యోగా దినోత్సవం



కన్నాయిగూడెం, జూన్ 21(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. యోగాతో ఆరోగ్యానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయని, యోగాతో ధ్యానం శ్వాస మీద ధ్యాస ఉంచడం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.ఒత్తిడిని తగ్గించడమే కాకుండా ఏకాగ్రతను పెంచేలా చేస్తుందని అవగాహన కల్పించడం జరిగింది.మరియు శనివారం రోజున ముప్పనపల్లి గ్రామంలో దోమల మందు పిచికారి చేయడం జరిగింది. డ్రైడే కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్,ఏఎన్ఎం కవిత మరియు ఆశా కార్యకర్తలు స్వప్న,సవిత,రాజేశ్వరి,కోమల పాల్గొన్నారు





# నిత్య యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



## ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

మల్హర్, జూన్ 21 మేజర్ న్యూస్ సూర్య : నిత్య యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరూ యోగా దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఓసిపి మైన్ ఆవరణలో






ప్రాణాయామం, యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. యోగా సాధన ఒత్తిడిని దూరం చేయడంతో పాటు క్లిష్ట పరిస్థితుల్ని తట్టుకునే సామర్థ్యాన్ని పెంచే ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రతి రోజూ దిన చర్యలో యోగాకు కొంత సమయం కేటాయించాలని అన్నారు. యోగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జనరల్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, మేనేజర్ డి శ్రీనివాస్, డీజీఎం రమేష్ బాబు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



## జూలై 9 దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

### సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్

తాడ్వాయి జూన్ 21మేజర్ న్యూస్ సూర్య : కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ జూలై 9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు.స్థానిక మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కె సమ్మక్క అధ్యక్షతన జరిగిన సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశం లో రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం 109 సంవత్సరాల కిందట పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొస్తు వాటిని అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు.లేబర్ కోడ్ లలో కనీస వేతనం,సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె హక్కు కాలరాయబడ్డాయి అని అన్నారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు.దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుపేరుతో ప్రభుత్వ రంగం సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి , నాలుగో లేబర్ కోడ్ లను రద్దు చేయడమే లక్ష్యంగా కార్మిక వర్గ ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన జూలై 9 దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి, సీఐటీయూ నాయకులు శ్రీనివాస్ శ్రీనివాస్ నర్సింగరావు,రుక్మిణి, సరిత,జమున,సుధా,రమాదేవి, నిర్మల,అరుణ,నాగమణి,బుజ్జి బాబు, ఆనంద్,భాగ్యలక్ష్మి,కవిత, రోజా రాణి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# 5వ బెటాలియన్ లో ఘనంగా అంతర్జాతీయ యోగ నిర్వహణ

గోవిందరావుపేట, జూన్ 21 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోనిచల్వాయి నందు గల 5వ తెలంగాణా స్పెషల్ పోలీస్ బెటాలియన్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచేసిన బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ద్వార నుండి విచేసిన యోగ గురువుల సూచనలతో వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం కార్యక్రమాలు నిర్వహించబడాయి. యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా కమాండెంట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం మట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పోలీసుల వృత్తి ఒత్తిడితో కూడినదిగా ఉండటంతో, యోగా ద్వారా శాంతి, మానసిక స్థిరత్వం, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చుని







ఆయన పేర్కొన్నారు. సుమారు రెండు గంటల పాటు యోగ అభ్యసించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, ఆర్ఐ లు స్వామి, వెంకటేశ్వర్లు, సాయిబాబు, భాస్కర్, బెటాలియన్ సిబ్బంది పాల్గొని యోగా దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# యోగ అనేది ఒక వ్యాయమా పద్ధతి కాదు

### విభిన్న రకాల యోగాసనాలతో ఆకట్టుకున్న విద్యార్థులు



చెన్నారావుపేట, జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య : యోగ అనేది ఒక వ్యాయామ పద్ధతి కాదని, అది మనిషిని తాను చేసుకోగల అత్యున్నత స్థితికి చేరవేసి ఒక సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానమని కే.జీ.బీ.వీ స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ అన్నారు. శనివారం మండల పరిధిలోని కేజీబీవీ, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శరీరక రుగ్మతలకు గురవుతున్నారని అన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయవచ్చన్నారు. రోజు ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వీరగోని స్వప్న , ఆర్ శశిధర్, కే సంతోష్, బాలాజీ రావు, ఎల్ మొగిలి, జి సుందర్, సతీష్ కుమార్, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.





# అర్హులందరికీ న్యాయం జరిగే వరకు పోరాడుతాం

### ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం

### చల్వాక ఆదివాసులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి

### ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి

### మాజీ జడ్పీ చైర్మన్ బాడే నాగజ్యోతి




తాడ్వాయి జూన్ 21మేజర్ న్యూస్ సూర్య : అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని కాటాపుర్ గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని పార్టీ శ్రేణులతో కలిసి బడే నాగజ్యోతి బెస్త గుంపు నుంచి కాటాపూర్ క్రాస్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆమె ప్రభుత్వం పై మండిపడ్డారు. ములుగు జిల్లాలలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.2023లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాటాపుర్ గ్రామంలో 108 మందికి భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశామని కొన్ని రోజుల తర్వాత ఎన్నికలు రావడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇండ్ల పట్టాల లబ్ధిదారులను అధికారులు జాప్యం చేయడంతో అక్కడి ఎమ్మార్వోను కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం అందించిన కూడా ఇండ్లపట్టాలు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఇప్పటికైనా ఇండ్ల పట్టాల లబ్ధిదారులపై స్పందించకపోతే జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు.మేడారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక దందా చేస్తూ ఉండగా అక్కడి తాహసిల్దార్ గిరిబాబు,మంజూల వారి లారీలను పట్టుకోని ఆఫీస్ కు తరలించిన నేపథ్యంలో వారి మీద ఉన్న కోపంతో అధికారులను బదిలీ చేయించి అక్రమ సంపాదనకు ఒడికడుతున్నారని ఆమె అన్నారు.నిత్యం మేడారం సమ్మక్క సారలమ్మ ను దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు తరలివస్తావుంటే ఇంచార్జి తాహసిల్దార్ నియమించడం ఏమిటని ప్రశ్నించారు.అదేవిధంగా అడవినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న ఆదివాసుల గుడిసెలను ఫారెస్ట్ అధికారులు తొలగించడం బాధాకరమైన విషయం అని అన్నారు.చల్వాక గ్రామంలో ఆదివాసులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టరేట్ ముందు భారీ ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య,పార్టీ సీనియర్ నాయకులు దిడ్డి మోహన్ రావు,నుశెట్టి రమేష్, పోగు నగేష్,ఇంద్రారపు లాలయ్య, సాయిని లక్ష్మీనర్సు, బందెల తిరుపతి,దొనకే తిరుపతి, గ్రామ అధ్యక్షుడు రంగు సత్యం, ఎండి రఫిక్,గండు బిక్షపతి,జాదు చంద్రం,మాజీ సర్పంచి గౌరమ్మ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మినా రవాణా చేసినా కఠిన చర్యలు

### కాళేశ్వరం ఎస్ఐ జి. తమాషా రెడ్డి



కాళేశ్వరం జూన్ 21 మేజర్ న్యూస్ సూర్య: నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కాళేశ్వరం ఎస్సై జి .తమాషా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ విత్తనాలు ఎరువులు రైతులకు అమ్మితే పీడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తామని విక్రయించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. రైతులను మోసం చేసే వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించిన నిల్వచేసిన అలాగే మహారాష్ట్ర నుండి నిషేధిత గడ్డి మందు రవాణా చేసిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు ఎరువులు పురుగు మందులకు డీలర్ల వద్ద నుండి రసీదులు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఆమోదించిన పత్తి విత్తనాలు మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ అధికారులకు గాని లేదా వ్యవసాయ అధికారులకు గాని తెలియజేయాలని తెలిపారు.

## రూ.10 కోట్ల 95 లక్షల రైతు భరోసా నిధుల విడుదల

### గీసుగొండలో 12367 మంది రైతుల అకౌంట్లోకి రైతు భరోసా నిధులు

గీసుగొండ జూన్ 21 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో ఈ వానాకాలం 2025 సీజన్ కింద రైతులకు పెట్టుబడి ఖర్చులు అందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను గత 5 రోజులుగా విడతల వారీగా విడుదల చేస్తోందని మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ బాబు తెలిపారు.ఈ సీజన్ జూన్ 5 నాటికి మండలంలో మొత్తం 14004 పట్టాదారు పాస్ పుస్తకాలు ఉండగా అందులో 12758 మంది రైతులకు 12 కోట్ల 42 లక్షల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం కోసం ట్రెజరీకి పంపించడం జరిగిందన్నారు. వీటిలో ఇప్పటివరకు 12367 మంది రైతులకు రూ.10 కోట్ల 95 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమైనట్లు పేర్కొన్నారు.మొత్తం 88% మంది రైతులకు 85% రైతు భరోసా డబ్బులు డిబిటి పద్ధతిలో ఖాతాలో జమయినట్లు తెలిపారు.పెట్టుబడి సాయం కింద పంటకాలం కంటే ముందే ఇట్టి రైతు భరోసా డబ్బులు నేరుగా రైతు ఖాతాలోనే జమ అవుతున్నందున విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుక్కోవడానికి ఈ డబ్బులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు.రైతు భరోసా నిధులు విడుదల కావడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

### డాక్టర్ - మైదం రాజు



గీసుగొండ జూన్ 21 (సూర్య): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎలుకుర్తి హవేలీ గ్రామంలో ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో డాక్టర్ మైదం రాజు ఆద్వర్యంలో అంతర్జాతీయ యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మైదం రాజు యోగా గురించి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండటం,మానసికంగా ప్రశాంతతో పాటు ఎలాంటి రోగాల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోడెపాక నరేష్ ,మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య ,సొసైటీ చైర్మన్ రక్కిరెడ్డి మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ( సతీష్, అరుణ) ఉపాధ్యాయులు,యోగా టీచర్స్ మహేష్, మేఘన, ప్రాథమిక హాస్పిటల్ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వివోఏలు, మహిళా సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, యువతి యువకులు, పుర ప్రముఖులు, కారోబార్ శంకర్ , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

### మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను అరికట్టేందుకు1908 టోల్ ఫ్రీ నెంబర్

### జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి




ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 21 (మేజర్ న్యూస్): సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జి అన్నారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ వాటిని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు అంకితభావంతో అధికారులు కృషి చేయాలని, ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, జిల్లాలో ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని, ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని, విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టికి వస్తె వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం మత్తు పదార్థాల నిర్మూలనకు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఈ సూర్యనారాయణ, డిసిఇబి, సెక్రటరీ డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ ఆఫీస్, సూపరింట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మోహన్, డాక్టర్ గోపాల్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, ములుగు దుర్గేశ్వర్, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ కె సైదులు, దుగ్నేశ్వర్, రవీందర్ రెడ్డి, జిల్లా బిసి అభివృద్ధి అధికారి, పి. సురేష్, జూనియర్ అసిస్టెంట్, ఇంటర్మీడియట్ విద్య విభాగం, శ్రీనివాస్ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ములుగు పాల్గొన్నారు.



## రాష్ట్రం కోసం జీవితాన్ని త్యాగం చేసిన స్ఫూర్తి ప్రదాత జయశంకర్ సార్

### టియూఎఫ్ ఫోరం నాయకులు



మల్హార్, జూన్ 21 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించి, తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయులు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, నిరంతరం ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను రగిలించిన మహనీయులు జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, అధికార ప్రతినిధి బోయిని రాజయ్య యాదవ్, టియూఎఫ్ మండల అధ్యక్షులు బూడిద సతీష్,మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, ఉద్యమ కారులు కోండ్ర సారయ్య, తోకల గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు



### మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ

చెన్నారావుపేట, జూన్ 21, మేజర్ న్యూస్ సూర్య : గిరిజన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి, వాటిని సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని.మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని గొల్లభామ తండాలో గిరిజన సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బాలకృష్ణ హాజరై మాట్లాడుతూ. గిరిజన సమాజాల వారి సంస్క ృతి, సాంప్రదాయాలు, జీవనశైలి, విద్య, ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితులు మరియు సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టాలన్నారు. అంతేకాకుండా తమ ప్రత్యేకమైన గుర్తింపు కాపాడుకుంటూనే ఆధునిక సమాజంలో అభివృద్ధి చెందడానికి ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ ఆఫీసర్, మండల తహసిల్దార్, మెడికల్ ఆఫీసర్, వెటర్నరీ డాక్టర్ మంజిలాల్, ఈ వో గోపాల్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నెక్కొండ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సూపర్వైజర్ రాధా, సిహెచ్ఓ భద్రయ్య, ఎమ్మార్రై రషీద్, ఎంపీఓ ఏ ఎస్ రాజు, ఏపీవో ఈజీఎస్ అరుణ, పంచాయతీ సెక్రెటరీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి



భీమదేవరపల్లి, జూన్ 20(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వసతి గృహాలను అడిషనల్ డిఆర్డిఓ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలించారు. ముల్కనూర్ లోని బాలికల వసతిగృహం, ఎస్సీ బాలుర వసతిగృహం, భీమదేవరపల్లి గ్రామంలోని ఎస్సీ, బీసీ వసతి గృహాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వసతి గృహాల్లోని సమస్యలను గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని సదుపాయాలను వారికి అందజేయాలన్నారు. భోజనానికి సంబంధించిన రోజువారీ మెనూ సూచిక పాటించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం భీమదేవరపల్లి గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట ఏపీవో కుమారస్వామి ఉన్నారు.

### ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు వర్థంతి వేడుకలు
### విశ్వకర్మ కార్పెంటర్స్
### అసోసియేషన్ తరపున ఘన నివాళి





జనగామ టౌన్. జూన్ 21 ( సూర్య ) :- జనగామ జిల్లా విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దీగోజు. సాంబ చారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా తను మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని తొలిదశ నుండే ఉద్యమాలు చేస్తూ రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర వహించి తన జీవితాన్నే పనంగా పెట్టి రాష్ట్రం ఏర్పడితే ఎన్నో లాభాలు చేకూరుతాయనే ఉద్దేశంతో మలిదశ ఉద్యమం లో భాగంగా ఎన్నో వ్యూహాలు రచించి రాష్ట్ర సాధనలో ముఖ్య పాత్ర పోషించిన జయశంకర్ ఆశయాలను అమలు పరచాలని అదేవిధంగా అసెంబ్లీ ప్రాంగణంలో జయశంకర్ సార్ పెద్ద కాస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఈ యొక్క రాష్ట్రా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు దీగోజు నరసింహచారి మరియు సంఘం ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, కోశాధికారి సాతెల్లి రాజమౌళి, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, బండ్ల మల్లేశం, మద్దోజు సిద్దయ్య చారి, మైలారం దామోదర్, వీరస్వామి, పడకంటి శ్రీరాములు, ముమ్మాడి గణేష్, కాసోజు సంతోష్ మరియు సంఘ సభ్యులు పాల్గొని నినాదాలు చేశారు

# డ్రగ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా యువత కృషి చేయాలి.







### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
### - వాలీబాల్ క్రీడాకారులకు బహుమతుల ప్రధానం.
### ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.

తాడ్వాయి జూన్ 21మేజర్ న్యూస్ సూర్య డ్రగ్స్,మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు నిర్మూలనకు యువత కృషి చేయాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ సూచించారు.శనివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత్తు మాదకద్రవ్యాల రహిత జిల్లా గా ఏర్పాటు చేయుటకు అందరి సహకారం అవసరమని అన్నారు. ప్రస్తుతం యువత చెడు అలవాట్ల వ్యసనాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.విద్యార్థులు మాదక ద్రవ్యాలు వాడినట్లు తమ దృష్టి కి తీసుక రావాలని,లేదా 1908 టోల్ ఫ్రీ నెంబర్ కుపిర్యాదు చేయాలని సూచించారు మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని,గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు.ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ,వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని అన్నారు.ఈ దిశగా పోలీస్, ఎక్సైజ్,రవాణా తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలి అన్నారు.అనంతరం మండలంలోని 22వాలీబాల్ జట్లు టోర్నమెంట్ లో పాల్గొనగా అందులో కామారం వాలీబాల్ క్రీడాకారులు గెలుపు పొందగా వారికి షిల్డ్ లు, అందజేశారు.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్,పసర సిఐ రవీందర్, ములుగు సీఐ, యస్ బి శంకర్,ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ట్రైనీ ఎస్ఐ మధుకర్, పోలీస్ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో లేమని ఎవరు అధైర్యపడవద్దు.

### -స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి.
### మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత గణేష్.



బయ్యారం మేజర్ న్యూస్ సూర్య,జూన్ 21.అధికారంలో లేమని అధైర్యపడవద్దని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు.నేటీ పరిస్థితిల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని ఏ ఒక్క కార్యకర్త కూడా అధైర్యపడవద్దని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని,స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ ల ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడే పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త నుండి మొదలుకొని గ్రామ,మండల, నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు ధైర్యంగా ముందుకు సాగాలని, బయ్యారం మండలంలో సర్పంచ్, ఎంపీటీసీల స్థానాలను అధిక సంఖ్యలో గెలిపించే బాధ్యతను సవాలుగా తీసుకోవాలని,ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాలా కాపాడుకుంటామని ఆయన కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించారు.త్వరలో జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బయ్యారం మండలంలోని అన్ని పంచాయతీ ల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కే ఓటు వెయ్యడానికి సిద్ధంగా ఉన్నారు.ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందని,రాబోయే ఖరీఫ్ సీజన్ నుండి రైతు భరోసా పూర్తిగా రద్దు చేసే ప్రయత్నం జరుగుతుందని,వృద్దులకు,వితంతువులకు 4 వేల పెన్షన్,దివ్యాంగులకు 6 వేల పెన్షన్,మహిళలకు ప్రతీ నెల ఖాతాలో 2500 జమ,పెళ్ళైన ఆడపిల్లకు తులం బంగారం,పేదలకు పది లక్షల రూపాయల ఆరోగ్య భీమా,తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం,గౌరవ భృతి,రైతులకు,కౌలు రైతులకు 15వేల రూపాయలు,రేషన్ డీలర్లకు 5వేలగౌరవ వేతనం లాంటి ఎన్నో హామీలు హామీలకే పరిమితమయ్యాయని,నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయడం లేదని ఆయన అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగౌతుందని అప్పటివరకు నాయకులు,కార్యకర్తలు సహనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం.

**-బీజేపీ సీనియర్ నాయకులు వన్నం రామారావు.**



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,జూన్ 21.దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని మండల బిజెపి సీనియర్ నాయకులు వన్నం రామారావు అన్నారు.శనివారం వికసిత్ భారత్ సంకల్ప లో భాగంగా కేంద్ర ప్రభుత్వ సుపరిపాలనపై మాట్లాడుతు దేశంలో ఎలాంటి స్కాములు లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించి పేదల సంక్షేమానికి 11 ఏళ్లుగా సేవలందిస్తున్నారని ప్రజల్లోకి తీసుకెళ్తున్నరన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మండల స్థాయిలో పోటీ చేసే భాజపా అభ్యర్థులు గెలుపొందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గడపగడపకు వివరించాలని అన్నారు.

## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం



మహబూబాబాద్ టౌన్ జూన్ 21 మేజర్ న్యూస్ (సూర్య) అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం 6 గంటల నుండి ఏడున్నర గంటల వరకు యోగా కార్యక్రమము నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి యోగ గురువు, ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ జె వి ఎన్ చారి హాజరైన యోగా సాధకులతో యోగా కార్యక్రమాలను నిర్వహింపజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు డా డోలి సత్యనారాయణ, సలహాదారులు మైస నాగయ్య, అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి లక్ష్మయ్య, కోశాధికారి విష్ణువర్ధన్, వాకర్స్ యోగా గురువు పరమేశ్వర్, ఇంకనూ 50 మంది వాకర్ మిత్రులు యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనుమతులు లేని మట్టి తవ్వకాలు రెండు టిప్పర్లను సీజ్ చేసిన ఎమ్మార్వో



భీమదేవరపల్లి, జూన్ 21(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో అనుమతులు లేని మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. మండలంలోని ముస్తఫాపూర్ గ్రామ శివారులో ఓ కంపెనీకి చెందిన వారు గత కొన్ని రోజులుగా అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టారు. టిప్పర్లతో మట్టిని యధేచ్చగా తరలిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మార్వో రాజేష్ తన సిబ్బందితో రెండు మట్టి టిప్పర్లను పట్టుకొని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనుమతులు లేకుండా ఎవరైనా మట్టి తవ్వకాలు చేపట్టిన, రవాణా చేసిన చర్యలు తప్పవని ఎమ్మార్వో రాజేష్ హెచ్చరించారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ



మహబూబాబాద్ టౌన్ జూన్ 21 మేజర్ న్యూస్ (సూర్య) మహబూబాబాద్ పట్టణంలోని కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ సమీపంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రథముడు అని, తన యొక్క రచనల ద్వారా భావ వ్యాప్తిని తెలంగాణ ప్రజలలో రగిలించి ఉద్యమ తీవ్రతను పెంచడంలో సఫలీకృతుడైనాడు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలకులు జయశంకర్ సిద్ధాంతాలను మరిచిపోయినట్లుగా అనిపిస్తుంది తెలంగాణలో రాబోయే తరం జయశంకర్ రచనలను వారి సిద్ధాంతాలను గుర్తుపెట్టుకోవాలని, ఆచరించాలని ఈ బస్టాండు ప్రాంతాన్ని జయశంకర్ జంక్షన్ గా నామకరణం చేశారు. ప్రజలందరూ ఈ ప్రాంతాన్ని జయశంకర్ జంక్షన్ గా పిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ మార్నేని వెంకన్న, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ నెహ్రూ, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, సలహాదారులు మైస నాగయ్య, టిపిజెఎసి నాయకుడు మైస శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తెలంగాణ ఉద్యమకారుడు మహమ్మద్ ఫరీద్, వహీద్, శంతన్ రామరాజు, ఆరుద్ర పరమాత్మ చారి, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు బలాస్తీ రమేష్, రాచకొండ ఉపేందర్ పి ఆర్ టి యు నాయకుడు హల్యానాయక్ ,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రాజు, ఎంఆర్పిఎస్ నాయకుడు సోమారపు వీరస్వామి, బాలికల కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం, ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కూరాకుల భారతి పిట్టల రాము కోటా సుధాకర్, పెద్ది వెంకన్న , సైదులు రెడ్డి, నట్టె రవి, దుగ్గి గోపాల్జానీ, వెంకట్ నాయక్ గోనే శ్యామ్ రావు, పెండ్లి అశోక్, వి.శ్రీనివాస్, మద్దెర్ల రాజన్న, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .

# 100రోజుల కార్యచరణ ప్రణాళిక ప్రతిష్టాత్మకంగా అమలు





## ప్రభుత్వ చేయూతతో వీధి వీక్రయదారులకు వ్యాపార పరిపుష్టి

## పురపాలక శాఖ మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్

జనగామ టౌన్. జూన్ 21(సూర్య):- జనగామ జిల్లా వివిధ రకాల వీధి వ్యాపారస్తులు మరియు మహిళా సంఘాలు వీధి విక్రయదారుల సమగ్ర అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం వినూత్న పథకాలతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు.

జనగామ పట్టణంలోని వీధివిక్రయదారులు మరియు స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో పట్టణంలో వీధివిక్రయదారుల జోన్ స్ట్రీట్ యందు స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలోని విధివిక్రయదారుల వ్యాపార నిర్వహణలో మరియు ఆర్థిక బలోపేతం చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వీధి విక్రయిదారుల కుటుంబ సభ్యులందరికీ పి.ఎం జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం సురక్ష బీమా యోజన, మరియు జన్ ధన్ యోజన పథకం ద్వారా ఆర్థిక, బీమా రంగంలో భద్రత కల్పిస్తూన్నట్లు తెలిపారు. చిన్న తరహా అపారస్తులకు బ్యాంకుల ద్వారా సూక్ష్మ మరియు మధ్యతరహా రుణాల అందించి వ్యాపార నిర్వహణకు తోడ్పాటును అందిస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణ పురపాలక శాఖ చేపట్టిన 100 రోజుల కార్యచరణ ప్రణాళిక లో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో వీధి విక్రయదారులతో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది ఈ ఫుడ్ ఫెస్టివల్లో వివిధ రకాల వీధి వ్యాపారస్తులు పాల్గొని ఆహార పదార్థాలను విక్రయించడం జరిగిందని తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు హర్షవర్ధన్, భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ జాఫర్ అలీ, జిల్లా కోఆర్డినేట్ రమేష్ నాయక్, జనగామ పట్టణ టౌన్ మిషన్ కోఆర్డినేటర్ వాణిశ్రీ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తిరుమల, షాహిన్ సుల్తానా, డేటా ఎంట్రీ ఆపరేటర్ రేణుక మరియు రిసోర్స్ పర్సన్లు, వీధివిక్రయదారులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు





మహబూబాబాద్ టౌన్, జూన్ 21, మేజర్ న్యూస్(సూర్య):ప్రపంచ 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ కుసుమ రమేష్ జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్, డాక్టర్లు లకు,స్టాఫ్ నర్సులు, సిబ్బంది అందరికీ కూడా యోగ క్లాసులు నిర్వహించడం జరిగింది అలాగే గుమ్మనూరు జూనియర్ కళాశాల బాలురులకు కూడా యోగ డే సందర్భంగా యోగా నిర్వహించడం జరిగింది అందుకుగాను కుసుమ రమేష్ గారిని ఐసిటిసి సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది సూపరింటెండెంట్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక కళా యోగ నేడు విశ్వవ్యాప్తంగా మన్ననలు పొందడం మన అందరికీ గర్వకారణం యోగా చేద్దాం సంపూర్ణ ఆరోగ్యంతో జీవిద్దాం అని మాట్లాడుతూ కుసుమ రమేష్ క్లాస్ ని అందరు కూడా పాటించడం జరిగింది అందుకుగాను కుసుమ రమేష్ కి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే మేనేజర్ బి రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఎల్ఐసి ప్లేస్ స్టాఫ్ నర్స్ జ్యోతి, అవుట్ రీచ్ వర్కర్ మానస పాల్గొన్నారు

### రైతు భరోసాతో హర్షించిన రైతులు
### రేవంత్ రెడ్డి మురళి నాయక్ చిత్రపటాలకు
### పాలాభిషేకం చేసినబానోతు రమేష్......



నెల్లికుదురు జూన్21మేజర్ న్యూస్(సూర్య) ఖరీఫ్ పంటల ప్రారంభంలోనేఅన్నదాతల కళ్ళలో ఆనందం నింపడానికిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమరపరిచిన రైతు భరోసాతోరైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంతోరైతుల హర్షం వ్యక్తపరుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు బానోత్ రమేష్ అన్నారు.శనివారం మండలంలోని నల్లగుట్ట తండా శివారు బానోత్ తండా దుర్గమ్మ ఆలయ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతురమేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూవానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్నసమయంలోరైతులకు ఆర్థికంగా అండగా నిలిచేలాప్రభుత్వం రైతు భరోసా విడుదల చేసిందని అన్నారు.రైతు భరోసాతో విత్తనాలు ఎరువులు ఇతర సాగు అవసరాలుతీరుతాయని, దీనితో రైతుల అవసరాలకు మేలు చేసిన వారయ్యారని అన్నారు.రైతుల అభివృద్ధి లక్ష్యంగాప్రభుత్వం చర్యలు కొనసాగిస్తూ భవిష్యత్తులో వ్యవసాయానికి మరింతస్థిరంగా లాభదాయకంగామార్చబోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బానోతు పాపులు, జింత, బానోతు రమేష్,రవి, గుగులోతు యాకూబ్, పీన, కిషన్ పాండు వెంకన్న తదితరులు ఉన్నారు,

# మనిషిలో నైతికత పెరగాలి....





### ప్రకృతిని ప్రేమించి కాపాడుకుంటేనే సమాజ ఆరోగ్యం...
### ప్రకృతి కవి వాగ్గేయకారుడు జయరాజ్ పిలుపు...

మహబూబాబాద్ జూన్ 21మేజర్ న్యూస్ (సూర్య)ప్రతి మనిషిహౌఆరోగ్యంతో పాటు నైతికత పెంచుకొని, ప్రకృతిని ప్రేమిస్తూ కాపాడుకుంటూనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ప్రకృతి కవి,వాగ్గేయకారుడు జయరాజ్ పిలుపునిచ్చారు.ఉషోదయ వాకర్స్ ,మిత్రా వాకర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాసనాలను వేయించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పాలబిందెల మల్లయ్య, కటిక రెడ్డి శ్రీనివాస్ అధ్యక్షత వహించగాహౌముఖ్యఅతిథిగా పాల్గొన్న జయరాజ్ మాట్లాడుతూ యోగా వల్ల వ్యక్తిగత ఆరోగ్యం పెరుగుతుందని దానితోపాటు కుటుంబహౌఆరోగ్యం పట్ల దృష్టి పెట్టి,హౌసమాజ%శీహౌ% ఆరోగ్యంగా ఉండాలి అంటే వ్యక్తిలో నైతిక విలువలు పెరగాలని దానితోనే సరిపోదని, ప్రకృతిని కాపాడుకుంటూ ప్రేమించినప్పుడు మాత్రమే సమాజంహౌసంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటుందని అన్నారు.ఇటీవల క్యాన్సర్ అతివేగంగా పెరుగుతుందని దానికి మూలం ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిపోవడమేనని, దానిని నివారించడానికి అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు గణపురపు అంజయ్య, డాక్టర్ దేవి రెడ్డి, డాక్టర్ నెహ్రూ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, తండ సదానందం, నల్లు సుధాకర్ రెడ్డి, ఇమ్మడి కృష్ణమూర్తి, కళ్లెం వెంకటరెడ్డి, పమ్మిరాజు, బోనగిరి రవీంద్ర గుప్తా, దాసరి ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి,సామ గోవర్ధన్, కన్నా అశోక్,ఉప్పల శ్రీనివాస్ ,నాల్ల వేణు ,వడ్డెబోయిన శ్రీనివాస్, సుంకర పరంధామయ్య, తీగల రాజేందర్, సుంకర వెంకటేశ్వర్లు,శారద,వసంత,శామ్, తదితరులు పాల్గొన్నారు.

# యోగ సర్వరోగ నివారిణి...








### మహమ్మద్ అబ్దుల్ రఫీ.

మహబూబాబాద్ జూన్ 21మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన నిత్యజీవితంలో యోగాబ్యాసనాలు చక్కని ఆరోగ్యంతో పాటు మంచి శరీరాకృతిని ఇస్తాయని, యోగ సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందని తెలిపారు.ఈ వేడుకలలో యోగా గురువులు నారాయణ ప్రకాష్, ఉప్పుల శ్రీనివాస్ లు పాల్గొని న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, న్యాయశాఖ సిబ్బందికి యోగాసనములు వేయించారు. ఈ సందర్భంగా యోగా దినోత్సవం ప్రాముఖ్యతను, యోగాసనములు వేయడం వలన ఆరోగ్యానికి ఒనగూరు ప్రయోజనములు, ఆహార నియమాలు పాటించవలసిన విధానము మొదలైన వాటి గురించి వివరంగా బోధించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, కోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, జిల్లాకోర్టు ప్రభుత్వ న్యాయవాది తొర్నాల నగేష్ కుమార్, సీనియర్ న్యాయవాదులు కొండపల్లి కేశవరావు, కొంపెల్లి వెంకటయ్య, మామిడాల సత్యనారాయణ, ప్రభాకర్,

# పెరిగిన ప్రభుత్వ పాఠశాల అడ్మిషన్స్



## బడిబాట నిర్వహణ మరియు అకాడమిక్ కార్యక్రమాలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న బుదారపు శ్రీనివాస్,

పెద్దవంగర,జూన్ 21, (సూర్య న్యూస్)2025-26 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెరిగాయని ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ అన్నారు. శనివారం పెద్దవంగరం మండల విద్యా వనరుల కేంద్రం నందు నిర్వహించిన బడిబాట నిర్వహణ మరియు అకాడమిక్ కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ పాల్గొని బడిబాటలో వచ్చిన అడ్మిషన్స్ వివరాలు, నోట్ బుక్, టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ పై అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో రివ్యూ చేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో 1433 మంది విద్యార్థులు ఉంటే ఈ విద్యా సంవత్సరానికి గాను 1563 మంది విద్యార్థులు ఉన్నారని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 130 మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని, ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు.

ఈనెల 25 నుండి 30వ తేదీ మధ్యలో బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి పరీక్ష ఫలితాలను జూలై 15 లోపు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి. కళాధర్, శేషవల్లి, సీఆర్పీలు సంతోష్, నిరంజన్,రంగయ్య రమాదేవి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది, రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, డాక్టర్ రవికుమార్,





పెద్దవంగర, జూన్ 21, (సూర్య న్యూస్)యోగ చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయుష్ మందిర్ డాక్టర్ రవికుమార్ శనివారం అంతర్జాతీయ యోగా డే వేడుకలను మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మరియు పల్లె దావఖాన ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు పల్లెదావఖాన వైద్యులు రాజ్ కుమార్ ఆయుష్ మందిర్ ఇన్స్పెక్టర్ కేశబోయిన శ్రీనివాస్ తో కలిపి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, యోగా చేద్దాం,-సంపూర్ణ ఆరోగ్యంతో జీవిద్దాం,, అని అన్నారు, మానవ నిజ జీవితంలో యోగాబ్యాసనాల వల్ల చక్కని ఆరోగ్యంతో పాటు మనిషి శరీర ఆకృతిని అందిస్తాయి. మనిషి యొక్క నిరోధక శక్తి కూడా యోగా చేయడం వల్ల పెరుగుతుందని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శేషవల్లి, మాజీ ఎఫ్ఎసిఎస్ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, ఏఎన్ఎం బూబా, అంగన్వాడి టీచర్లు అరుణ, సుకన్య, ఆశా వర్కర్లు రజిత, హేమలత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ లో ఘనంగా సార్ వర్ధంతి వేడుకలు



హసన్పర్తి, జూన్ 21, మేజర్ న్యూస్ (సూర్య).గ్రేటర్ వరంగల్ 5 వ డీవిజన్ హనుమాన్ నగర్ ఫేజ్ 1 కాలనీలో శనివారం తెలంగాణ సిద్ధాంత కర్త తెలంగాణ జాతి పీత ఆచార్య కొత్త పల్లి జయశంకర్ 14వ వర్ధంతి సందర్భంగా జయ శంకర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లు అర్పించిన బిఆర్ ఎస్ జిల్లా నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..వలస పాలకుల చెరలో బందీ అయిన తెలంగాణ తల్లి విముక్తి కోసం ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణను ఎట్లా దోపిడీ చేస్తున్నరో ఆయన చెప్పని వేదిక లేదు. రత్నగర్భ సమస్త వనరుల సిరుల మాగాణమైన తెలంగాణ యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని అనుక్షణం పరితపించిన మహా రుషి ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్కు మార్గదర్శిగా.. సమస్త తెలంగాణకు మార్గనిర్దేశకుడిగా ఆయన చేసిన కృషి సదా స్మరణీయం. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా పని చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మొట్ల మనోహర్, కుమార్ రెడ్డి, చిర్ర శ్రవణ్, రాజ్ కుమార్, వెంకటేష్, వీరస్వామి,రియాజ్, రవి కిరణ్, సుమన్ ,అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు..






మహబూబాబాద్ జూన్ 21మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్లోని లెర్నింగ్ ట్రీ స్కూల్లో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని అట్టహాసంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ సాధన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యోగా ప్రాముఖ్యతపై విద్యార్థులకు ఉద్బోధన చేశారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా పాల్గొని వివిధ యోగా ఆసనాలు ప్రదర్శించారు. ఆరోగ్యంగా జీవించేందుకు యోగా ఒక మార్గమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాధన రెడ్డి మాట్లాడుతూ యోగా మన సంప్రదాయం. ఇది మన శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు శాంతిని అందిస్తుంది. ప్రతి ఒక్కరూ దీనిని తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని అన్నారు. ఈ యోగా దినోత్సవం విద్యార్థులకు ఆరోగ్యపరంగా కూడా, వ్యక్తిత్వ వికాస పరంగా కూడా గొప్ప అవగాహనను కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీయ, రంజిత్,ప్రతిభ,మహేశ్వర్, నిహారిక,విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగామ లోని స్ప్రింగ్ వాలీ గ్లోబల్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



జనగామ టౌన్ జూన్ 21(సూర్య):-యోగ డే ని పురస్కరించుకొని ఈరోజు బాలాజీ నగర్, జనగామ లోని స్ప్రింగ్ వాలీ గ్లోబల్ స్కూల్లో ఘనంగా యోగ డే ని జరుపుకున్నారు. ముఖ్య అతిధులుగా యోగ గురువులు శ్రీమతి యశోద మరియు శ్రీ గీతేష్ బజాజ్ విచ్చేసి వారి యొక్క అమూల్యమైన సందేషా న్ని ఇస్తూ పిల్లలకు చక్కటి ఆసనాలను నేర్పించి వాటి ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమములో కరెస్పాండంట్ శ్రీ నలుసాని తిరుపతి రెడ్డి , ప్రిన్సిపాల్ శ్రీ రావుల ఉపేందర్ బాబు , మరియు పేరెంట్స్, స్టాఫ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా జలగం సన నూతన వస్త్రాలంకరణ వేడుక ఆశీర్వదించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల జూన్ 21 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు జలగం నరేష్ - సంధ్య కుమార్తె సన, కుమారులు సద్గుణ్ సాహు, సాత్విక్ ల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య మండల ప్రధాన కార్యదర్శి చింత రవి మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ సీనియర్ పాత్రికేయులు ఈటూరి విజయ్ కుమార్ మండల సీనియర్ నాయకులు కూతాటి నరసింహులు జెరిపోతుల సాయిలు సుడిగెల హనుమంతు తాటిపెల్లి మహేష్ వర్రె మధు చింత పరుశరాములు మండల యూత్ అధ్యక్షులు బానోత్ నవీన్ నాయక్ గుండె రమేష్ నలుగూరి పరుశరాములు గాదరి శ్రీకాంత్ చింత నరేందర్ పానుగంటి క్రిష్ణ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హసన్పర్తిలో ప్రత్యేక యోగా కార్యక్రమం





హసన్‌పర్తి, జూన్ 21, మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి గారి ఆధ్వర్యంలో హసన్పర్తి సుజాత విద్యానికేతన్ హై స్కూల్ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు యోగాపై తమ సందేశాన్ని అందిస్తూ, ఆరోగ్య జీవన విధానానికి యోగా ఎంత ముఖ్యమో వివరించారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, మేకల హరిశంకర్, మండల ఉపాధ్యక్షులు గుడిశాల మమత, ప్రధాన కార్యదర్శి కోయేడ రాజు, కార్యదర్శులు దాది మధుసూదన్, ఒజ్జ కుమార్, సీనియర్ నాయకులు మట్టెడ సుమన్, జీల సురేష్ యాదవ్, తిరుపతి రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు పబ్బు ఉమాదేవి, కుంబర్కర్ సాయి, రాణి, మండల కార్యవర్గ సభ్యులు రాజేష్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగాచార్య రమేష్, మేకల హరిశంకర్ గారు యోగా ప్రదర్శనలో విశేష పాత్ర పోషించారు. యోగా అనంతరం భాజపా హసన్పర్తి కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహించబడింది. పర్యావరణ పరిరక్షణకు ఈ కార్యక్రమం అద్భుతమైన సందేశాన్ని అందించింది.

# బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ నిధులు విడుదల చేయాలి...



## నిధులు విడుదల చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం...

మహబూబాబాద్ జూన్ 21మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పెండింగ్లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డల రామ్మూర్తి ,తెలంగాణ గిరిజన సంఘం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్, పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అదనపు షెడ్యూల్ కులాల అభివృద్ధి జిల్లా అధికారి నరసింహస్వామి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు పెండింగ్లో ఉండడం వల్ల ఎస్సీ ఎస్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.చాలా ప్రైవేట్ పాఠశాలల్లో నిధులు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పెండింగ్ నిధులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు లేనియెడల రాబోయే రోజుల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకన్న ,తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతి బస్సు కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల మహేందర్, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ దిలీప్ మహేష్ వినయ్ ప్రమోద్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యోగ సర్వరోగ నివారిణి





### హనుమకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ,అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు

ఆత్మకూరు జూన్ 21, మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ యోగా దినోత్సవం లో భాగంగా ఆత్మకూరు మండలం కామారం గ్రామంలో అమృత్ సరోవర్ వద్ద శనివారం జరిగిన యోగ ఉత్సవాల్లో హనుమకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ యోగా అంటే ఐక్యం అని అర్థం.. యోగా అన్నది ఒక సమకాలీన విజ్ఞాన శాస్త్రమని మన కాలానికి ఎంతో ముఖ్యమైనదని, మీరు అన్నింటితో ఐక్యమైతే అదే యోగ అని ... యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే ఒక ప్రాచీన అభ్యాసం. ఇది శ్వాస నియంత్రణ, ధ్యానం మరియు భంగిమలతో కూడి ఉంటుందని, ఇది శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక శ్రేయస్సును పెంపొందించడంలో సహాయపడుతుందని ప్రతి ఒక్కరూ రోజు ఉదయం ఖచ్చితంగా యోగా చేసేలా అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఉపాధి హామీ ద్వారా చేపట్టిన మునగ, మామిడి ప్లాంటేషన్స్ ను సందర్శించారు. ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్స్ సుధాకర్, సురేందర్, జి పి సిబ్బంది రాంబాబు, రాంచందర్, గ్రామస్తులు మరియు ఉపాధి హామీ వేతనదారులు హాజరైనారు.

# గ్రామాలలో పొదుపు సంఘాలు పేదలకు ఎంతో వరం



### - చేయూత పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్ .

ఆత్మకూరు జూన్ 21, మేజర్ న్యూస్ (సూర్య):. శనివారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ్ గ్రామంలో అకాల మరణం చెందిన సయ్యద్ లాల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించుచు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాలలో పొదుపు సంఘాలు పేదలకు వరం అని చేయూత పురుషుల పొదుపు సంఘం వ్యవస్థాపకులు నీల రవీందర్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేదల ఆర్థిక అవసరాలు తీర్చుకొనుటకు పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరినీ సంఘంలో సభ్యులుగా చేర్పించి వారి ఆర్థిక అవసరాలకు ఎంతో తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే హౌజుబుజుర్గు గ్రామంలో చేయూత పురుషుల మహిళల పొదుపు సంఘం ఏర్పాటు చేసి వారి నుండి ప్రతినెల పొదుపుల రూపంలో డబ్బులు సేకరించి తిరిగి ఆ సభ్యులకు ఆర్థిక అవసరాలు తీర్చుట కొరకు అప్పుల రూపంలో అందించడం జరుగుతుందన్నారు. అప్పు తీసుకున్నటువంటి సభ్యులు అకాల మరణం చెందినట్టయితే ఆర్థిక భారం ఆ కుటుంబం పై పడకుండా వారికి ఆర్థిక సహాయం చేయడంజరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే సంఘ సబ్యులు సయ్యద్ లాలు అకాల మరణం చెందడం మూలంగా వారి సతీమణికి రూ.20 వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సయ్యద్ మౌలా, సంఘ పాలకవర్గ సభ్యులు బొడిగ రాంబాబు ,షేక్ హుస్సేన్ ,సయ్యద్ కరీం, సయ్యద్ యాకుబ్ సయ్యద్ మౌలా ,నీలం కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఐఐటి, జేఈఈ ఫలితాల్లో విజయ డంక మోగించిన ఎస్ పి ఆర్ విద్యార్థులు





. హసన్‌పర్తి, జూన్ 21, మేజర్ న్యూస్ (సూర్య).హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ వద్దగల ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో శనివారం ప్రతిభ పురస్కారోత్సవ కార్యక్రమం జరిగింది. గత నెలలో వెలువడిన ఐఐటి, జేఈఈ ఫలితాల్లో ఎస్ పి ఆర్ స్కూలుకు చెందిన జి. నికిత (ముంబాయి ఐఐటి), టి. అభిరామ్ (కాలికట్ ఐఐటి), డి. సాకేత్ (భువనేశ్వర్ ఐఐటి), ఆర్. శివకుమార్ (పాట్నా ఐఐటి), డి. తేజస్విని (కాలికట్ ఎన్ ఐ టి), జి. దీపిక (జంషెడ్పూర్ ఎన్ఐటి), టి. వరుణ్ (వరంగల్ ఎన్ఐటి), ఆర్ వర్షిత్ (రూర్కెలా-ఎన్ఐటి) విద్యార్థులు ఆలిండియాలో ర్యాంకులు సాధించి మంచి ఫలితాలను పొందారు. ఇలాగే ప్రతి సంవత్సరం ఎంతోమంది విద్యార్థులు ఐఐటి, జేఈఈ పరీక్షలలో విజయాన్ని సాధిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతిభా పురస్కారోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వందేమాతరం ఫౌండర్ అధ్యక్షుడు రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో మానవ జీవన గమనాన్ని మార్చే ఏకైక సాధనం విద్య అని అన్నారు. అలాంటి విద్యను అందించే పాఠశాల దేవాలయం అని విద్యార్థులను భావి, భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని అలాంటి వారి పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని అన్నారు. అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులను గౌరవించాలని 'తల్లి ఒడి మొదటి బడి' అని అలాంటి తల్లి మొదట సంస్కారం నేర్పి సమాజంలో గొప్పవాడిగా ఎదగాలని నేర్పిస్తుందన్నారు. తండ్రి అందుకు మార్గాన్ని సులభం చేస్తాడని, అలాంటి తల్లిదండ్రులను మనం నిత్యం గౌరవించి, దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగాలకు కూడా వెనుకాడకుండా సైనికుడిగా పోరాడాలన్నారు. ఎస్ పి ఆర్ పాఠశాలలో విద్యార్థులకు మానవీయ విలువలతో కూడిన విద్యను అందించడం పట్ల పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ను అభినందించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలను బోధిస్తూ, సంపూర్ణాంతర వికాసమే లక్ష్యంగా విద్యాబోధనను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నైతిక విలువలు పరోపకార గుణం విద్యార్థుల్లో పెంపొందిస్తున్నామని, ప్రతి సంవత్సరం మా ఎస్ పి ఆర్ విద్యార్థులు ఐఐటి, జేఈఈ, నీట్ పరీక్షల్లో విజయాన్ని సాధిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో జరుగుతున్న బేసిక్ విద్య విధానం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ అవుతుందని తెలియజేస్తూ.. విద్యార్థుల అభివృద్ధికి బాటలు వేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ అనంతరం ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టపడి చదవాలని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి కేవలం యువకులైన విద్యార్థులకే సాధ్యమన్నారు. అలాంటి విద్యార్థులు దేశ పురోగమనానికి బాటలు వేస్తారని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వలస జ్ఞానేశ్వర్, ఆకుతోట రాంబాబు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మనోవేదనకు గురై ఉరేసుకుని ఆత్మహత్య

గీసుగొండ జూన్ 21 మేజర్ న్యూస్ (సూర్య)ఎన్ని హాస్పిటల్స్ తిరిగిన ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మనోవేదనకు గురై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఎలుకుర్తి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసుకులు తెలిపిన వివరాల ప్రకారం ఎలుకుర్తి గ్రామానికి చెందిన మంద బాబు 56 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ,ఎన్ని హాస్పిటల్లో చూపించిన తగ్గకపోవడంతో మనోవేదనకు గురై 21న మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో బాత్రూంలో గల కర్రకు తాడుతో ఉరి వేసుకొని చనిపోయినాడు అని మృతుడి భార్య మంద రేణుక ఇచ్చిన దరఖాస్తు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్ తెలిపారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆలయంలో ప్రత్యేక పూజలు





తరిగొప్పుల జూన్ 21 మేజర్ న్యూస్ సూర్య జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో గాయపడి యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మండల కేంద్రంలోని జగ్గయ్యపేట కాలనీలో హనుమాన్ దేవాలయంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని శనివారం రోజున టిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక అభిషేకం చేయించి కొబ్బరికాయలు కొట్టి అభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సొంటెక్క చంద్రయ్య సొంటెక్క వెంకటేశ్వర్లు మాజీ వార్డ్ మెంబర్ పర్మాణి కొమురయ్య ఆవుల సంపత్ గొలుసుల వెంకయ్య రవి వెంకటయ్య సారయ్య రాజు కరుణాకర్ అంజయ్య రాజయ్య ఓదెలు కనకయ్య రాజు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ ను కలిసిన బిజెపి మండల అధ్యక్షులు చందు రాజు మండల సమస్యలపై చర్చించిన బిజెపి మండల అధ్యక్షులు.....



నెల్లికుదురుజూన్ 21 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని పలు సమస్యలపై జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ ని కలిసినట్లు బిజెపిమండలఅధ్యక్షులు చందు రాజు యాదవ్ తెలిపారు. శనివారం బిజెపి మండల అధ్యక్షులుచందు రాజుహైదరాబాదులో ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరంచందు రాజు మాట్లాడుతూ కెనరా బ్యాంకు ఏర్పాటుపై, చెరువుల పునరుద్ధరణ పనులు ఇంకా మొదలు కాకపోవడం పైచర్చించామని అన్నారు.సమస్యలు విని సానుకూలంగా స్పందించినట్లుతెలిపారు.

# మండల వ్యాప్తంగా యోగా వేడుకలు







తరిగొప్పుల జూన్ 21 మేజర్ న్యూస్ సూర్య అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తో పాటు కస్తూర్బా గాంధీ మరియు బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రవీందర్ మరియు స్పెషలాఫీసర్ సునీత మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని విద్యార్థులు మానసికంగా శారీరకంగా బలంగా ఉండటం వల్ల ఉన్నత శిఖరాలను వారు అవరోధిస్తారని ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రోజు యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మనసు ప్రశాంతత నిత్యం ఉత్సాహంగా ఉంటారని వారు తెలిపారు నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ తీరిక లేకుండా తమ జీవితాన్ని గడుపుతున్నారని దీని ద్వారా వాళ్ళ అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ యోగాకు కొంత సమయాన్ని కేటాయించి ఆరోగ్యంగా జీవించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ జానకి మెడికల్ ఆఫీసర్ గాదె ప్రశాంత్ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్ రంగమ్మ ఏఎన్ఎం వసంత యోగా ట్రైన సిద్ధార్థ రెడ్డి ఉపాధ్యాయులు విజయ జోసఫ్ బేబీ జోసఫ్ పాషా అమర్నాథ్ శ్రీనివాస్ నాగరాణి అనిత శ్రీనివాస్ సుమలత రవి కుమారస్వామి సంధ్య లక్ష్మీనారాయణ మహాలక్ష్మి అనూష శివ కరుణ స్పెషల్ ఆఫీసర్ సునీత కవిత సరస్వతి ఉపేంద్ర సంధ్యారాణి ఉషారాణి స్వరూప సంధ్యారాణి ఆవుల శ్రీనివాస్ యాదవ్ పబ్బోజు రాం బ్రహ్మచారి అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జయశంకర్ సార్ నేటి సమాజానికి స్ఫూర్తి దాయకం.



## అక్కంపేట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దం కృష్ణంరాజు

ఆత్మకూరు జూన్ 21, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ నేటి సమాజానికి స్ఫూర్తి దాయకంమని స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ముద్దం కృష్ణంరాజు అన్నారు. జయశంకర్ సార్ 14 వ వర్ధంతి సందర్భంగా ఆయన జన్మస్థలం అక్కంపేట గ్రామంలో కృష్ణంరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల మాజీ ఎంపీపీ గోపు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ ఎనక తాళ్ల విజయ హంశాల్, ఆత్మకూరు మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిలువేరు బిక్షపతి ,మాజీ వార్డ్ నెంబర్లు ఓదెల రవీందర్ ,రేగుల రాజేష్ , పెద్దబోయిన రవి ,మండల కార్యదర్శి వాసరి భద్రయ్య , మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం నరేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముస్కు మల్లయ్య , ఎరుకల చంద్రపాల్ , కడుదుల జనార్ధన్ , ఎండి యాకుబ్ పాష , బొడ్డు శ్రీనివాస్, నాగన బోయిన కుమారస్వామి ,గోపు దూడేలు, బోల్ల బోయిన కుమార్, బోయిని రవి, మాదాసి పైడి, మండల గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకల రఘు, నాగనబోయిన అనిల్, మంద ప్రవీణ్, పోలేపాక వినోద్, దారంగుల రాజ్ కుమార్, గోనె విష్ణు, రేగుల నాగరాజు, ఊరటి నాగరాజు, గోపు సాయిరాం, పెండ్లి పవన్ తదితరులు పాల్గొని జయశంకర్ సార్ కు నివాళులు అర్పించినారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం..





కేసముద్రం,జూన్ 21 : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించు కొని శనివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి కల్వల జడ్పీ హైస్కూల్లో యోగా డేను ప్రారంభించి,యోగా విశిష్టతను విద్యార్థులకు వివరించారు.కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ కొమ్ము రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనాలలో పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు సైతం పాల్గొని వివిధ యోగాసనాలను ప్రదర్శించారు.కేసముద్రం విలేజ్ శ్రీ వివేకావర్ధిని హైస్కూల్లో కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థుల చే యోగా కార్యక్రమం నిర్వహించారు. కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య ఆధ్వర్యంలో యోగ డేను ఘనంగా నిర్వహించారు.స్థానిక లక్ష్మీ సాయి గార్డెన్ లో యోగా దినోత్సవ కమిటి నిర్వాహకుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన యోగ శిక్షకులు ఎస్. జయపాల్ రెడ్డి , బోగోజు నాగేశ్వర చారి పర్యవేక్షణలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్ పాల్గొని యోగాను ప్రారంభించి,యోగ ఆవశ్యకతను వివరించారు.కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు గుండు సురేందర్ ఆధ్వర్యంలో యోగా డేను నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, కల్వల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ తోపాటు ఆయా కార్యక్రమాలలో ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, గండి శ్రీనివాస్,



పెద్దగాని రవి, ఒరుగంటి శ్రీను, ప్రముఖ సీనియర్ న్యావాది తుంపిళ్ళ హశ్రీనివాస్,రాజకీయ నాయకులు పోదిల నరసింహారెడ్డి, గాంతి వెంకట్ రెడ్డి,రామడుగు వెంకటాచారి,హభువనగిరి ఉపేందర్,మంగిశెట్టి నాగయ్య,వేముల సతీష్ రెడ్డి,చలగొల్ల వెంకన్న పూర్ణ కంటి భాస్కర్, వ్యాపార వేత్తలు ఓలం గోవర్ధన్ గిరి, ఓలం వీరభద్రం, కంచు సురేందర్,అల్లం నిరంజన్,లక్కాకుల నరసయ్య,హచింతనూరు సతీష్, ఇండ్ల వెంకన్న,హపొన్నుతుల దేవేందర్ రెడ్డి,మచ్చిక అశోక్,హబొల్లోజు వీరన్న బోనగిరి శివ,బెజ్జం సురేష్ సామల నగేష్, సారంగపాణి,తవిడిశెట్టి కరుణాకర్ తో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రతిపేదవాడి కల నెరవేరుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

### .డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్

### ఇందిరమ్మ ఇండ్లకుభూమిపూజ చేసిన బాలాజీ నాయక్.

నెల్లికుదురు జూన్ 21 మేజర్ న్యూస్(సూర్య) పార్టీలకు అతీతంగాప్రతి పేదవాడి కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శనివారం మండలంలోని రత్తిరాం తండాలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకుకొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసారు.అనంతరం బాలాజీనాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను నిజమైన పేదవాడికిపార్టీలకు అతీతంగా ఇవ్వడం జరిగిందని,బిఆర్ఎస్ ప్రభుత్వంపదేళ్ల పాలనలోఉన్నప్పటికీ ఏ ఒక్క పేదవాడికిఇవ్వకుండా మోసం చేశారనిఅన్నారు. పేదవాడి సొంత ఇంటి కలఇందిరమ్మ రాజ్యంతోనే సకారం అవుతుందనిఅన్నారు.త్వరలోనే ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారంతో ప్రస్తుతం 3500 ఇండ్లతోపాటుగా మరో వెయ్యి ఇళ్లను మంజూరు చేస్తున్నారని అన్నారు.వచ్చేస్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి,మరింత అభివృద్ధిపొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్,పంచాయతీ కార్యదర్శి రవితేజ,ఏం సి డైరెక్టర్ భాస్కర్ నాయక్,మోహన్



నాయక్,దేశీరామ్,దేవేందర్, వెంకన్న,రమేష్, నెహ్రూ,వెంకన్న,గోపి, ఇందు,రాజేందర్,శంకర్,లక్ష్మి సతీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం

### ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి

### శ్రీనివాసరెడ్డి





ఆత్మకూరు జూన్ 21, మేజర్ న్యూస్ (సూర్య):శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆత్మకూరు గ్రామపంచాయతీ ఆవరణలో ప్రపంచ యోగా దినము పురస్కరించుకొని ఆత్మకూరు ప్రత్యేక అధికారి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవం జరుపుకున్నారు. %వీ%ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం పొందవచ్చునని యోగా గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి శ్రీనివాసరెడ్డి తో పాటు ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్వేత, శాఖ గ్రంథాలయ ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్, బిల్ కలెక్టర్ రాంబాబు, ఆత్మకూరు హెల్త్ సెంటర్ నుండి ఏఎన్ఎం సునీత ఆశాలు తోట రాణి, పూజారి రమ ,పెరుమాండ్ల అన్నపూర్ణ ,తోట అరుణ, అంగన్వాడి టీచర్లు పద్మ ,కరుణ ,ఉమా ,దేవమ్మ ,సులోచన మరియు ఆత్మకూరు గ్రామ పంచాయతీ సిబ్బంది కోకిల అశోకు. జంగా కుమారస్వామి, మంద సారంగం తదితరులు పాల్గొన్నారు

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం

### అక్రమం, అన్యాయం.

### బేషరతుగా వెంటనే విడుదల చేయాలి.

### సీతంపేట మాజీ ఎంపిటిసి

### బండారి రజిత చేరాలు డిమాండు.



హసన్‌పర్తి, జూన్ 21, మేజర్ న్యూస్ (సూర్య).హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హనుమకొండ పోలీసులు హైదరాబాద్ ఎయిర్ పోర్టులో అక్రమంగా అరెస్టు చేశారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సీతంపేట మాజీ ఎంపీటీసీ బండారి రజిత చేరాలు పేర్కొన్నారు.కౌశిక్ రెడ్డిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన పోరాడుతున్న కౌశిక్ రెడ్డిని కక్ష పూరతంగా అక్రమంగా అరెస్టు చేయడం, చేయించడం ప్రభుత్వానికి శ్రేయస్కరం కాదని సీతంపేట మాజీ ఎంపిటిసి బండారి రజిత చేరాలు అన్నారు.

# అభివృద్ధికి అడ్డుకాము.. మమ్ములను ఆగం చేయకండి.



కేసముద్రం, జూన్ 21 :కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల విస్తరణలో వివక్ష చూపుతున్నారని, కొన్నిచోట్ల ఎక్కువ, మరికొన్ని చోట్ల తక్కువ విస్తీర్ణం నిర్ణయిస్తున్నారని, రోడ్డు విస్తరణ కార్యక్రమం పట్టణంలో ఒకే తరహాలో అమలు చేయాలని, పట్టణ అభివృద్ధికి తాము అడ్డుకాబోమని రోడ్డు విస్తరణలో జీవనోపాధి కోల్పోతున్న నిర్వాసితు లు,వివిధ పార్టీల నేతలు, పట్టణ వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులు శనివారం కేసముద్రం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించి మున్సిపాలిటీ అధికారులకు, అర్ అండ్ బి, డిఈ శ్రీకాంత్ లకు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీలో అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే రోడ్ల విస్తరణ పేరుతో ఒకచోట ఒక్కో తరహా మార్కింగ్ ఇవ్వడం సరి కాదన్నారు. పట్టణం ప్రారంభం నుండి చివరి వరకు ఉన్న రోడ్లను పూర్తిగా ఒకే విధానంలో విస్తరించాలని, పెద్ద చిన్న, ధనిక, పేద బేధం చూప కూడదని పేర్కొన్నారు. బైపాస్ రోడ్డు విస్తరణ తక్కువగా మార్కింగ్ ఇచ్చి, పట్టణ నడిబొడ్డు రోడ్డులో చేపట్టిన రోడ్ల విస్తరణకు ఎక్కువ విస్తీర్ణం మార్కింగ్ ఇవ్వడం వల్ల చాలామందికి నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోడ్డు విస్తరణలో నిరుపేదలు ఆగం కాకుండా ఆదుకోవాలని,రోడ్డు వెడల్పును తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం



మంగపేట, జూన్ 21, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పోలీసులు స్టేషన్లో ఎస్ ఐ టివిఆర్ సూరీ ఆధ్వర్యంలో నిర్వహించి యోగాసనాలు చేశారు. అదేవిధంగా రాజుపేట పిఎం శ్రీ జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించగా విద్యార్థుల యోగాసనాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు అక్కడికక్కడే ఒకరు మృతి

గీసుగొండ జూన్ 21 మేజర్ న్యూస్ (సూర్య)అతివేగంగా కారు నడుపుతూ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గీసుకొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకార మండలంలోని సూర్య తండ గ్రామానికి చెందిన ఆంగోతు దస్రు , (56సం) మధ్యాహ్నం సూర్య తండా నుండి అతని వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళుటకు సూర్య తండా క్రాస్ రోడ్ వద్ద వరంగల్ టు నర్సంపేట రోడ్డుపై అతని టీవీఎస్ ఎక్సెల్ బండి గిర్నీ బావి వైపు తిరిగే క్రమంలో మధ్యాహ్నం 3గంటల సమయంలో వరంగల్ నుండి నర్సంపేట వైపుకు వెళుతున్న కారు అతివేగంగా , అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఆంగోతు దస్రు కి ఢీకొనడంతో తల,పొట్ట భాగంలో తీవ్ర గాయాలు కావడంతో అక్కడి కక్కడే చనిపోయాడు.సూర్య తండా గ్రామస్తులు అతని కుమారుడికి తెలుపగా మృతుడి కుమారుడు ఆంగోతు శ్రీనివాస్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు గీసుకొండ సీఐ ఎ.మహేందర్ తెలిపారు.

## స్వామి వారిని దర్శించుకున్న సినీ నిర్మాత



మంగపేట, జూన్ 21, సూర్య(మేజర్ న్యూస్):రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామి వారిని సిని నిర్మాత బెల్లంకొండ సురేష్, పద్మ దంపతులు మరియు సాయి శ్రీనివాస్ సాయి గణేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో వారికి స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శేష వస్త్రాలు కప్పి స్వామి వారి ఆలయ విశిష్టతను అందించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ ఐ




మంగపేట, జూన్ 21, సూర్య(మేజర్ న్యూస్):మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం డ్రగ్ ఎవేర్నెస్ వీక్ లో భాగంగా కళాశాల విద్యార్థులకు మంగపేట పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్ ఐ శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ అక్రమంగా ఎవరైనా డ్రగ్స్ తరలిస్తే వారి సమాచారం అందించిన వారికి రివార్డు ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. డ్రగ్స్ వాడటం వల్ల అనేక సమస్యలు ఉంటాయని పేర్కొన్నారు. డ్రగ్స్ కి అలవాటు పడితే అది జీవితాన్ని నాశనం చేస్తుందని తెలిపారు. తరగతి గదుల్లో విద్యార్థులకు విద్యాబోధనతోపాటు డ్రగ్స్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా సూచించారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు సివిల్ , ఆర్ పి ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.